

నవరాత్రి అంటే తొమ్మిది రాత్రు లు. నవ అంటే తొమ్మిది, రాత్రి అంటే రాత్రి. రాత్రులు విశ్రాంతిని, పునరుజ్జీవనాన్ని అందిస్తాయి. రాత్రిపూట మీరు మీ అంతరా త్మలోకి చూసుకుంటారు, ఉద యాన్నే మీరు ఉ త్సాహంగా, వి శ్రాంతిగా ఉంటారు.అదే విధంగా, నవరాత్రి లేదా తొమ్మిది రాత్రులు అంటే, మీరు మీ మూలం వైపు, మీ అంతరాత్మలోకి చూసుకునే సమయం. ప్రార్థనలు, మంత్రా లు, ధ్యానం, ఉపవాసం మరి యు ఇతర ఆధ్యాత్మిక అభ్యా సా ల ద్వారా మిమ్మల్ని మీరు పోషించుకుంటూ, పునరుజ్జీవింపజేసుకుంటూ, మీతో మీరు గడపడాని కి ఇది సంవత్సరంలో సరైన సమ యం. అలా గడిపిన తర్వాత మీ రు ఉత్సాహంగా, నూతనంగా, సృజనాత్మకంగా ఉ ంటారు. నవ రాత్రి మీలోని ఆత్మకు విశ్రాంతి సమయం. ఇది మీరు అన్ని ఇం ద్రియ కార్యకలాపాల నుండి మి మ్మల్ని మీరు ఉపసంహరించుకుని, మీలోనే విశ్రాంతి తీసుకునే స మయం. ఈ ఇంద్రియ కార్యకలాపాల నుండి ఉపసంహరణ మి మ్మల్ని మీ అంతరాత్మలోకి మ రింత లోతుగా తీసుకువెళుతుం ది. అదే మన జీవితాలలో ఆనం దం, సంతోషం మరియు ఉత్సా హానికి అసలైన మూలం.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 344 | గురువారం | 15 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5


# ఎల్‌నినోను ఎలాగైనా ఎదుర్కోవాల్సిందే

## ఊరికే కూర్చుంటే ఉద్యోగం ఊస్టింగ్

కరెంటు కోతలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు సీఎం తీవ్ర హెచ్చరిక

పంటలను కాపాడేందుకు విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని ఎన్నిసార్లు చెప్పాలి?

కరెంటు ఉత్పత్తిని ఎందుకు పెంచటం లేదు?

కోతలకు రోజుకో కారణం చెప్పొద్దు

వచ్చే 20 రోజులు పంటలకు కీలకం

ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంటు ఆపొద్దు

ఎల్‌నినో అనేది కరోనా లాంటి విపత్తే

జూన్ దాకా అమలయ్యేలా యాక్షన్‌ప్లాన్

తాగునీటికి ఇబ్బందులు తలెత్తొద్దు

ఎల్‌నినో ప్రభావంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ప్రజా దీవెన, హైదరాబాద్, అక్టోబరు 14 :** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న విద్యుత్ అంతరాయాలపై ఆ శాఖ ఉన్నతాధికారుల మీద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సాఫీగా జరిగేలా చూడాలని తాను పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. 'ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది నేను. రైతుల

మిగతా 2 లో





## ప్రపంచ దేశాలతో పోటీ ప్రయత్నం

వ్యాపార అనుకూల వాతావరణం తెలంగాణ ప్రత్యేకత

యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాం

యూకే మేయర్ల ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో సీఎం

02

మన సంస్కృతి సంప్రదాయాలకు

# అంతర్జాతీయ గుర్తింపు



ప్రాచీన సంపద పరిరక్షణకు జ్ఞాన్ భారతం చొరవ

పురాతన వస్తువుల స్వదేశీ పునరాగమనానికి ప్రత్యేక చర్యలు

బృహత్తర భారత్ సదస్సులో ప్రధాని మోడీ సందేశం

# సింగరేణి అడ్డాలో అంతులేని అవినీతి



03

మూడేండ్లలోనే సంస్థలో 10 వేల కోట్ల దోపిడీ

సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

రెండుపార్టీలు కలిసి అదానీకో, అంబానీకో అమ్ముతయ్

సింగరేణి స్కామ్‌లపై బీజేపీ నేతలు నోరుమెదపరేం?

కమీషన్లు ముడుతున్నయా.. కప్పం కడుతున్నరా?

కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను సహించలేకనే

నాడు కోల్‌బెల్ట్ ప్రాంతం తుపాకులతో తిరగబడ్డది

స్వరాష్ట్రం కోసం కేసీఆర్ జెండా ఎత్తి నిలబడితే ఇదే

సింగరేణి గడ్డ ఆయనకు అండగా నిలబడింది

కార్మిక గర్జన సభలో బీఆర్‌ఎస్ వర్కింగ్ కేటీఆర్

సర్కార్‌పై మర్లవడి కార్మిక హక్కులు సాధిస్తామని హామీ

మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కుంభకోణాల కుంభమేళా జరుగుతున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణిలో సైట్ విజిట్ స్కామ్, డీజిల్ స్కామ్, జిలెటిన్ స్టిక్స్ స్కామ్, సోలార్ స్కామ్, జైపూర్ పవర్ స్కామ్.. ఇలా స్కాముల లిస్ట్ చిత్ర గుప్తుడి చిట్టా కూడా సరిపోనంత పెద్దగా ఉన్నదని దుయ్యబట్టారు.

# అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాల అమలు



తెలంగాణలో పుట్టడమే అదృష్టంగా భావించేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్రంలో రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా విద్యుత్‌లో ప్రజలను వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని. ఒక్క అచ్చంపేట నియో జకవర్గంలో ఇప్పటికే కొత్త ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ లైన్ల కోసం సుమారు రూ.75 కోట్లు వెచ్చించామని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం నాగర్కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్లో అచ్చంపేట ఎమ్మె ల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

# వారిద్దరికీ మరణ దండన

## మీరట్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

తప్పు చేసిన వారిని శిక్షించడం కూడా ధర్మంలో భాగమేనన్న న్యాయమూర్తి

భర్తను చంపి, బ్లూ డ్రమ్లో కప్పేసిన మహిళ.. సహకరించిన ప్రియుడు



04

# రైల్వే ఉద్యోగులకు ఉత్పాదక బోనస్

11,40,770 మందికి అందనున్న 78 రోజుల వేతనం

ఐడీబీఐలో వాటా విక్రయానికి ఆమోదం

మరో ఐదేళ్ల పాటు ఎన్‌ఎస్‌ఏపీ అమలుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం

రైల్వే ఉద్యోగులకు రూ.2,010 కోట్ల ఉత్పాదకత ఆధారిత బోనస్ (పీఎల్బీ) చెల్లించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపుపై ఉత్కంఠ కొనసాగుతోంది.

04



# ఎల్‌నినోను ఎలాగైనా ఎదురుకోవాల్సిందే

మొదటి పేజీ తరువాయి

పంటలను కాపాడేందుకు తగిన విధంగా విద్యుత్ సరఫరా చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితి మారటం లేదు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను సహించేది లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎవరినీ ఉపేక్షించను. అవసరమైతే విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీ.. సంబంధిత విభాగపు ఐఏఎస్ లను, ఉన్నతాధికారులను సస్పెండ్ చేస్తా' అంటూ సీఎం తీవ్రస్థాయిలో హెచ్చరించినట్లు సమాచారం. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలవారీగా ప్రస్తుత పరిస్థితులను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విద్యుత్ అంతరాయాలపై సీఎం స్పందిస్తూ.. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు లింకేజీ ఏర్పాట్లు చేసినా యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌లో పూర్తి సామర్థ్యం మేరకు ఉత్పత్తి ఎందుకు జరగడం లేదన్నారు. ఈ క్రమంలోనే, తాను ఇప్పటికే పలుమార్లు ఆదేశాలు జారీ చేసినా పరిస్థితులు మారకపోవటంపై అధికారుల మీద విరుచుకుపడ్డారు. విద్యుత్ అంతరాయాలకు రోజుకో కారణం చెప్పవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా రేయింబవళ్లు విద్యుత్ సరఫరా చేయాలని, పంటలు చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వచ్చే 20 రోజులు పంటలకు అత్యంత కీలకమని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ కొరత కారణంగా రైతులు పంట నష్టపోకూడదని తెలిపారు. వ్యవసాయానికి విద్యుత్ అవసరం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అందుకు అనుగుణంగా సరఫరా పెంచాలన్నారు.

ఎల్‌నినో కూడా కరోనా లాంటి విపత్తేనని, ఈ పరిస్థితి ఎప్పటివరకు ఉంటుందో ఎవరికీ తెలియదని సీఎం



రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అప్రమత్తం కాకపోతే సంక్షోభం తలెత్తుతుందని హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో ఎల్‌నినో ప్రభావాన్ని లోతుగా అంచనా వేసి, సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మళ్లీ వానలు పడే వరకూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే జూన్ వరకు అవసరమైన యాక్షన్‌ప్లాన్‌ను ప్రతి శాఖ రూపొందించాలని ఆదేశించారు. రాబోయే సంక్షోభాన్ని ముందుగానే అంచనా వేసి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయలన్నారు.

### తాగునీటికి, పశుగ్రాసానికి ఇబ్బందులు తలెత్తవద్దు

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సరఫరా సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మాణ రంగంతో పాటు ఇతర అవసరాలకు.. మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో (ఎస్టీపీలు) శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో పశువులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి గ్రూప్-1, గ్రూప్-2 స్థాయి అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయా మండలాల్లో వర్షాభావ పరిస్థితులు, విద్యుత్, తాగునీటి సరఫరా, పంటలు, పశుగ్రాసం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతలను వారికి అప్పగించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

### గ్రామసభలు, కళాజాతలతో ప్రజల్లో అవగాహన

కళాజాతల ద్వారా ప్రజలకు ఎల్‌నినో ప్రభావాన్ని వివరించాలని, నీరు, విద్యుత్ పొదుపుతో పాటు రాబోయే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలకు ఈ విపత్తు తీవ్రతను వివరించాలని, దసరా నుంచి దీపావళి వరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సీఎం ఆదేశించారు.

# మన సంస్కృతి సంప్రదాయాలకు అంతర్జాతీయ గుర్తింపు

## ప్రాచీన సంపద పరిరక్షణకు జ్ఞాన్ భారతం చొరవ

### పురాతన వస్తువుల స్వదేశీ పునరాగమనానికి ప్రత్యేక చర్యలు

### బృహత్తర భారత్ సదస్సులో ప్రధాని మోడీ సందేశం



**న్యూఢిల్లీ:** భారతదేశ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. విదేశాలకు తరలిపోయిన పురాతన వస్తువులను తిరిగి స్వదేశానికి తీసుకురావడంతోపాటు ప్రాచీన తాళపత్ర గ్రంథాలను పరిరక్షిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జ్ఞాన్ భారతం చొరవ ఈ దిశగా కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో బుధవారం నుంచి మూడు రోజుల పాటు జరుగుతున్న బృహత్తర భారత్: ప్రపంచవ్యాప్తంగా భారత సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నవారికి ప్రధాని లిఖిత సందేశం పంపారు. సదస్సు ప్రారంభకార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ ఆ సందేశాన్ని చదివి వినిపించారు. భారతీయ సంగీతం, నృత్యం, సినిమా, వంటకాలు ప్రపంచవ్యాప్తంగా వివిధ సమాజాలతో దేశానికి సాంస్కృతిక అనుబంధాలను బలోపేతం చేస్తున్నాయని మోడీ పేర్కొన్నారు. చారిత్రక స్మారక కట్టడాల పరిరక్షణతోపాటు, తరతరాలుగా అందుతున్న విజ్ఞాన సంపదను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని ఇందిరా గాంధీ జాతీయ కళల కేంద్రం (ఐజీఎన్సీఏ) ఈ సదస్సును నిర్వహిస్తోంది. భారతదేశ సాంస్కృతిక వారసత్వం, సరిహద్దులకు అతీతంగా విస్తరించిన నాగరికతా సంబంధా లు ప్రధాన ఇతివృత్తాలుగా చర్చలు జరగనున్నాయి. కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ ప్రారంభసమావేశానికి హాజరయ్యారు. భారతదేశానికి ప్రపంచం లోని వివిధ ప్రాంతాలతో ఉన్న చారిత్రక, సమకాలీన సాంస్కృతిక సంబంధాలపై చర్చించేందుకు పలు దేశాల ప్రతినిధులు, రాయబారులు, పండితులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

# వారిద్దరికీ మరణ దండన

## మీరట్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

### తప్పు చేసిన వారిని శిక్షించడం కూడా ధర్మంలో భాగమేనన్న న్యాయమూర్తి

### భర్తను చంపి, బ్లూ డ్రమ్లో కప్పేసిన మహిళ.. సహకరించిన ప్రియుడు

**మీరట్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మీరట్ బ్లూడ్రమ్ హత్య కేసులో దోషులు ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాకు స్థానిక కోర్టు మరణశిక్ష విధించింది. ముస్కాన్ భర్త సౌరభ్ రాజ్పుత్ (మర్చంట్ నేవీ అధికారి) హత్య కేసులో ఈ సంచలన తీర్పు వెలువడింది. డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జ్ అరవింద్ కుమార్ మిశ్రా తీర్పు సందర్భంగా మహాభారత శ్లోకాన్ని ఉటంకించారు. తప్పు చేసిన వారిని శిక్షించడం కూడా ధర్మంలో భాగమే (దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ) నన్నారు. ఈ తరహా నేరాలు సమాజంలో తీవ్ర భయాందో ళనలు కలిగిస్తాయని జడ్జి వ్యాఖ్యానిం చారు. ఈ కేసులో ముస్కాన్, సాహి లను దోషులుగా రెండు వారాల క్రితం జడ్జి తేల్చగా, ఇప్పుడు శిక్షను ప్రకటిం చారు. ముస్కాన్, సాహిల్ ఇద్దరూ జైలు నుంచి వర్చువల్గా విచారణకు హాజరయ్యారు. సౌరభ్ రాజ్పుత్ ఎంతో మంచి వ్యక్తి అని. నిందితులకు మరణ శిక్ష విధిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ముస్కాన్ రస్తోగి తల్లిదండ్రులు కోర్టుకు చెప్పారు. అంతేకాదు జైలులో ఉన్న రస్తోగిని వారు కలుసుకోలేదు. ఈ కేసుకు సంబంధించి 122 విచారణలు జరగ్గా, 22 మంది సాక్షుల వాంగ్మూలా లను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లా తమ వివాహేతర బంధానికి అడుగా ఉన్నాడని భావించి, పథకం ప్రకారం సౌరభ్ రాజ్పుల్ను హత్యచేసినట్లు జడ్జి తేల్చారు. 2025 మార్చి 3న ముస్కాన్ రస్తోగి ఇంద్రానగర్లోని తమ నివాసంలో భర్త సౌరభ్ రాజ్పుత్కు ఆహారంలో మత్తు మందు కలిపి తినిపించగా, కొంతసేపటికి సాహిల్ శుక్లా రంగప్రవేశం చేశాడు. ఇద్దరూ కలసి కత్తులతో పొడిచి సౌరభ్ను హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్లోకి తీసుకెళ్లి ముక్కలుగా చేసినట్లు ప్రాసిక్యూషన్ కోర్టుకు తెలిపింది. దుర్వాసన రాకుండా మృతుడి శరీర భాగాలను బ్లూడ్రమ్లో వేసి, సిమెంట్, ఇసుక, నీరు కలిపిన మిశ్రమం వేసి సీల్ చేసినట్లు వివరించింది. ఆ తర్వాతి రోజు నిందితులు ఇద్దరూ హిమాచల్ ప్రదేశ్కు పారిపోయారు. సౌరభ్ ఫోన్ నుంచే అతడి కుటుంబ సభ్యులతో ముస్కాన్ చాట్ చేస్తూ, అతడు జీవించి ఉన్నట్లు నమ్మించింది. మార్చి 17న బంధువులు, స్థానికులు అనుమానంతో సౌరభ్ ఇంటికి వెళ్లి చూడడంతో విషయం బయటకు వచ్చింది.

# అతిక్రమణ కేసులో అరగండాలు

## జంతర్ మంతర్ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు

### అతిక్రమణ కేసులో ఐదు రోజుల జ్యుడిషియల్ కస్టడీ

### పిరికిపంద చర్యగా వర్ణించిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** జంతర్ మంతర్ వద్ద అతిక్రమణకు సంబంధించిన కేసులో సీజేపీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముందస్తు అరెస్టు చేసిన తర్వాత బుధవారం వారిని న్యాయస్థానం కస్టడీకి అప్పగించింది. దాంతో వారిని తీహార్ జైలుకు తరలించారు. బాండ్ నిబంధనల ఉల్లంఘన, నేరపూరిత అతిక్రమణ, ఆదేశాలను ధిక్కరించడం.. తదితర ఆరోప ణలపై ఇద్దరు నాయకులపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇదే కేసులో ముందస్తుగా అరెస్టయిన అజింక్య షిండేను వ్యక్తిగత బాండ్పై విడుదల చేశారు. మంగళవారం తాళం వేసి ఉన్న గేటు ఎక్కి, బారికేడ్లను దాటి జంతర్ మంతర్ ప్రదేశంలోకి ప్రవేశించిన బృందంలో వీరున్నారు. జంతర్ మంతరను నిరసనలకు అనుమతించిన ప్రదేశాల జాబితా నుంచి తొలగించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అపుతోస్ రాంకాలను అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య అని కాంగ్రెస్ ఎంపీ, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చెప్పారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసనలో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం నేరం కాదు.. అందుకు యువతను జైలులో పెట్టడం పిరికి నంద చర్య.. యువత, పాత్రికేయులు, ఇండియా కూటమి.. వేర్వేరు వేదికలు, కానీ లక్ష్యం ఒక్కటే.. నిరసనలన్నీ ఒక్కటే.. అవి తమ రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం పౌరులు చేస్తున్న డిమాండ్లు.. జంతర్ మంతర భారత ప్రజలది. దానిని మేము తిరిగి స్వాదీనం చేసుకుంటాం అని ఎప్పి వేదికగా రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మరోవైపు, భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థ పట్ల కాంగ్రెస్కు అత్యంత గౌరవం ఉందని లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ.. పేర్కొన్నారు. రాజకీయ, ప్రజా ప్రతిఘటన కొనసాగుతుందని, చివరికి విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యకం చేశారు. రాహుల్ గాంధీ. మద్దతుకు సీజేపీ వ్యవస్థాపరుడు అభిజిత్ దిప్పె కృతజ్ఞతలు తెలిపారు.

# మీ పెట్టుబడులకు మాది పూచీ..!

### ప్రపంచంలోని వివిధ దేశాలతో పోటీ పడుతున్నాం

### వ్యాపార అనుకూల వాతావరణం తెలంగాణ ప్రత్యేకత

### యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాం

### యూకే మేయర్ల ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్ రెడ్డి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో పెట్టు బడులు పెట్టే యూకే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించి సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హామీ ఇచ్చారు. విధానాల కొనసాగింపు, భారీగా అందుబాటులో ఉన్న నైపుణ్య మానవ వనరులు, అనుకూల మైన వ్యాపార వాతావరణం తెలంగాణకున్న ప్రత్యేకతలని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తయారీ రంగంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించనుందని తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాలతో తెలంగాణ పోటీపడుతోందనిసీఎం చెప్పారు. డాక్టర్ ఎంసీహెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్లో బుధ వారం సౌత్ యార్క్ షైర్, నార్త్ యార్క్ షైర్, వెస్ట్ యార్క్ షైర్ మేయర్లు ఆలివర్ కాపర్డ్, డేవిడ్ స్కాత్, ట్రేసీ బ్రాబిన్ నేతృత్వంలోని యూకే ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఇటీవల భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యం లో తెలంగాణ-యూకే ప్రాంతీయ భాగస్వామ్యాన్ని వాణి జ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, విద్య, సాంస్కృతిక రంగా ల్లో మరింత బలోపేతం చేయడంపై ఈ భేటీలో చర్చించారు.

### పలు రంగాల్లో తెలంగాణకు ప్రత్యేకత

కొత్తగా ఏర్పాటైన రాష్ట్రంగా తెలంగాణ తన ఖ్యాతిని పెంచుకున్న తీరును, ఆర్థిక, పారిశ్రామిక ప్రగతిని వివరించారు. సమాచార సాంకేతిక, ఔషధాల రంగం, లైఫ్సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, రక్షణ, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో దేశంలోనే కీలక రాష్ట్రంగా తెలంగాణ ఎదిగించని సీఎం వారికి వివరించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు యూకే పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలను ఆయన ఆహ్వానించారు.

### తెలంగాణ రైజింగ్ 2047'లో టోనీ బ్లెయిర్ భాగస్వామ్యం

తెలంగాణ దీర్ఘకాలిక అభివృద్ధి 'అభివృద్ధి ప్రణాళిక 'తెలంగాణ రైజింగ్ 2047' రూపకల్పనలో మాజీ బ్రిటీష్ ప్రధాని టోనీ బ్లెయిర్ కీలక పాత్ర పోషించారని సీఎం రేవంత్రెడ్డి గుర్తుచేశా రు. 2025 డిసెంబర్లో ప్రారంభించిన ఈ ప్రణాళిక రూప కల్పనలో ప్రపంచస్థాయి నాయకులు, ఆర్థికవేత్తలు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు భాగస్వాములయ్యారని



గుర్తు చేసుకున్నారు.

### ఆధునిక తయారీపై దృష్టి

ఆధునిక తయారీ రంగం, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, సాంకేతిక వస్త్ర నైపుణ్యాలు, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన-అభివృద్ధి రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేయాలని యూకేమేయర్లు ఆకాంక్షించారు. భవిష్య త్లో తెలంగాణను మరోసారి సందర్శించి వాణిజ్య, వ్యాపార, పెట్టుబడులు, పలు రంగాలలో సంస్థాగత భాగస్వామ్యాలను మరింత పటిష్టం చేసుకునేందుకు యూకే ప్రతినిధి బృందం ఆసక్తి వ్యక్తం చేసింది. సౌత్ యార్క్ షైర్ మేయర్ ఆలీవర్ కాసర్డ్ మాట్లాడుతూ.. యార్క్షైర్లో వివిధ రంగాల్లో సుమా రు 1.50 లక్షల వ్యాపార సంస్థలు ఉన్నాయని, తెలంగాణకు తమ ప్రాంతంతో అనేక అంశాల్లో సారూప్యత ఉందని అన్నా రు. తెలంగాణలోని భారీ టాలెంట్ పూల్(నైపుణ్య వనరులు), వనరులు, విస్తరిస్తున్న డిజిటల్ ఎకానమీని యార్క్షైర్ సద్వినియోగం చేసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. వెస్ట్ యార్కైర్ మేయర్ ట్రేసీ బ్రాబిన్ తెలంగాణ, యార్క్ షైర్ల మధ్య ఉన్న సారూప్యతలను ప్రస్తావిస్తూ.. తమ ప్రాంతాలు - పరస్పరం సోదరభావాలతో కలిసి మెలిసి ఉన్నాయని = వ్యాఖ్యానించారు.

### ఉత్తర ఇంగ్లండ్ విస్తృత భాగస్వామ్యం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు యూకే ప్రతినిధి బృందానికి స్వాగతం పలుకుతూ హైదరాబాద్లోని జీనోమ్ వ్యాలీ, అభివృద్ధి చెందుతున్న ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ ను సందర్శించాలని ఆహ్వానించారు. అధునాతన సాంకేతికత, - స్వచ్ఛ ఇంధనం, నాలెడ్జ్ ఆధారిత అభివృద్ధిపై తెలంగాణకున్న దూరదృష్టి.. ఉత్తర ఇంగ్లండ్తో ఉన్న బలమైన బంధంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇటీవల సీఎం నేతృత్వంలో జరిగిన యూకే పర్యటనలో ప్రముఖ విశ్వవిద్యా లయాలు, వ్యాపార సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకు న్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రపంచంలోని - ప్రముఖ విశ్వవిద్యాలయాలకు తెలంగాణ కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యూకేఐబీసీ) సీఈవో కిషోర్ జయరామన్, బ్రిటీష్ డిప్యూటీ హైకమిషన్, హైదరాబాద్ అధికారులు, సీఎం సలహాదారు కె.రామకృష్ణరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

భౌగోళికంగా, రాజకీయంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ హైదరాబాద్లో 2025 మేలో 72వ మిస్ వరల్డ్ పోటీలను విజయవంతంగా నిర్వహించామని సీఎం రేవంత్ తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) కారణంగా వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని యువతకు నైపుణ్య శిక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పెద్ద సంస్థల అవసరాలకు అనుగుణంగా నేరుగా నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. 30 వేల ఎకరాల్లో ప్రపంచస్థాయి శాటిలైట్ నగరంగా అభివృద్ధి చేయనున్న భారత్ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ను త్వరలోనే విడుదల చేస్తామని సీఎం వెల్లడించారు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీ, రివర్ ఫ్రంట్ ఎకానమీకి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ప్రణాళికను కూడా వివ రించారు. ఈ సందర్భంగా యూడే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన 'యూకే-ఇండియా సెట్ అండ్ రీజినల్ సినర్జీస్' నివేదికను సీఎం ఆవిష్కరించారు.

# సింగరేణి అడ్డాలో అంతులేని అవినీతి

**మూడేండ్లలోనే సంస్థలో 10 వేల కోట్ల దోపిడీ**

**సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు**

**రెండుపార్టీలు కలిసి అదానీకో, అంబానీకో అమ్ముతయ్**

**సింగరేణి స్కామ్‌లపై బీజేపీ నేతలు నోరుమెదపరేం?**

**కమీషన్లు ముడుతున్నయా.. కప్పం కడుతున్నరా?**

**కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను సహించలేకనే నాడు కోల్‌బెల్ట్ ప్రాంతం తుపాకులతో తిరగబడ్డది**

**స్వరాష్ట్రం కోసం కేసీఆర్ జెండా ఎత్తి నిలబడితే ఇదే సింగరేణి గడ్డ ఆయనకు అండగా నిలబడింది**

**కార్మిక గర్జన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్**

**సర్కార్‌పై మర్లవడి కార్మిక హక్కులు సాధిస్తామని హామీ**



**ప్రజా దీవెన, కరీంనగర్ :** మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కుంభకోణాల కుంభమేళా జరుగుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణిలో సైట్ విజిట్ స్కామ్, డీజిల్ స్కామ్, జిలెటిన్ స్టిక్స్ స్కామ్, సోలార్ స్కామ్, జైపూర్ పవర్ స్కామ్.. ఇలా స్కాముల లిస్ట్ చిత్ర గుప్తుడి చిట్టా కూడా సరిపోనంత పెద్దగా ఉన్నదని దుయ్యబట్టారు. ఇప్పటికే ట్రాన్స్‌కోలో 24శాతం వాటాను ప్రైవేట్ అప్పగించేందుకు ద్వారాలు తెరిచిన రేవంత్ సర్కార్, ఇక సింగరేణిని కూడా ఏ అదానీకో, అంబానీకో అప్పజెప్పి ప్రైవేట్‌పరం చేయాలని కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం రాత్రి సింగరేణి కార్మిక గర్జన సభలో కేటీఆర్ సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వరాజ్య సాధన కోసం ఆనాడు సింగరేణి చేసిన పోరాటాలు త్యాగాలను గుర్తుచేస్తూనే.. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణిలో జరిగిన అభివృద్ధిని కార్మికులకు వివరించారు. ఇదే సమయంలో మూడేండ్లు కాంగ్రెస్ పాలనలో సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, కార్మికులకు జరుగుతున్న అన్యాయం, సింగరేణిని ప్రైవేటీకరణ కుట్రలు, వేల కోట్ల కుంభకోణాలు జరుగుతున్నా సీబీఐ విచారణ చేయించకుండా బీజేపీ కొనసాగిస్తున్న చీకటి ఒప్పందం, తదితర అంశాలపై కార్మిక లోకానికి వివరించి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందని రుజువులతో వివరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే సింగరేణి ప్రైవేట్ బలిపీఠంపై ఉన్నదని పేర్కొన్నారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలపై బీజేపీ నాయకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆగడాలు, దోపిడీకి తెరపడి, సింగరేణి తిరిగి సిరుల గనులుగా మారాలంటే కేసీఆర్ ఒక్కరే శ్రీరామ రక్ష అని స్పష్టంచేశారు. కార్పొరేట్ గద్దల నుంచి కోడి తన పిల్లలను రక్షించుకున్నట్టు ప్రైవేట్‌రంగ సంస్థలను కాపాడుకున్నది కేసీఆర్ ఒక్కరేనని, ఆయనతోనే సింగరేణికి భద్రత ఉంటుందని తేల్చిచెప్పారు. అందుకే భవిష్యత్తులో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌ను గెలిపించాలని కార్మిక లోకానికి కేటీఆర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### ఉత్పత్తిలో.. ఉద్యమాల్లో మొనగాళ్లు మీరే..

సింగరేణి కార్మికులకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాదు.. ఉద్యమాలు కూడా ఉత్పత్తి చేయగలరని కేటీఆర్ పేర్కొన్నారు. 'చరిత్ర నిండా కార్మికుల కష్టం ఉన్నది. నల్లబొగ్గుకు నెత్తురు అద్ది ప్రాణాలు కోల్పోయిన వాళ్లు ఉన్నరు. చీకటి గుహల్లో రక్త తర్పణం చేసిన వాళ్లు ఉన్నరు. ఎన్నో త్యాగాలు చేసిన కార్మిక కుటుంబాలు నా కంటే మీకే బాగా తెలుసు. చావుతో సావాసం చేసే కార్మికులు ప్రపంచంలో ఎక్కడైనా ఉన్నారా అంటే.. అది మన సింగరేణిలోనే ఉన్నారని గర్వంగా చెప్పుకోవచ్చు.. మీకు బొగ్గు ఉత్పత్తి చేయడమే కాదు.. ఉద్యమాలు ఉత్పత్తి చేయడమూ తెలుసు.. మీ అందరికీ తెలుసు ఉత్పత్తిలో మొనగాళ్లు మీరు.. ఉద్యమాల్లో కూడా మొనగాళ్లు మీరు. కేసీఆర్ పిలుపు ఇస్తే 35 రోజుల పాటు ఒకసారి, 7రోజుల పాటు మరోసారి మొత్తం 42రోజుల పాటు ఒక్క పెళ్ల రాకుండా మీరు తిరుగబడితే.. దక్షిణాది రాష్ట్రాలు మొత్తం చిమ్మ చీకట్లో ఉన్న సంగతి ఎవ్వరూ మర్చిపోలేరు' అని చెప్పారు. నాడు కేసీఆర్ జంగ్ సైరన్ ఊదితే సింగరేణి గడ్డ అండగా ఉన్నదని గుర్తుచేశారు.

### చైతన్యం ఉన్న గడ్డ ఇది..

'కష్టపడ్డాం.. అందరం సమిష్టిగా పోరాడినం. కేసీఆర్ నాయకత్వంలో ఒకవైపు మీరు.. మరొక వైపు తెలంగాణ సబ్బండ వర్ణం కలిసి కట్టుగా ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నం' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఇక్కడి ప్రజల ఆశీర్వదిస్తే ఒక సామాన్య ఉస్మానియా కాలేజీ విద్యార్థి, దళిత బిడ్డ బాల్క సుమన్‌ను పెద్దపల్లి పార్లమెంట్ నుంచి, ఒక సింగరేణి కార్మికుడు కొప్పుల ఈశ్వర్‌ను రామగుండం నుంచి గెలిపించిన చైతన్యం మీదని చెప్పారు.

### కేసీఆర్ పాలనలో నిరంతర వెలుగులు

పదేండ్ల కేసీఆర్ పాలనలో సింగరేణి ఒక వెలుగు వెలిగిందని కేటీఆర్ తెలిపారు. నవరత్న, మహారత్న కంపెనీలకు దీటుగా కార్మికులు కసితో పనిచేసి బొగ్గు ఉత్పత్తి చేస్తే రెప్పపాటు కూడా అంతరాయం లేకుండా అన్ని వర్గాలకు బ్రహ్మాండంగా 24గంటల పాటు కరెంటు ఇచ్చిన దేశంలో ఒకే ఒక నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కానీ ఇవాళ పరిశ్రమలకు పవర్ హాలిడేలు.. రైతుల మోటర్లు కాలిపోవడం.. లో వోల్టేజీ సమస్యలు.. కరెంట్ రాదు.. ఇండ్లల్ల బుగ్గలు వెలుగయి.. ఎండకాలం పడుకుంటేమంటే ఫ్యాన్ కూడా తిరుగని పరిస్థితి దాపురించిందని కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. ఎక్కడికక్కడ పొలాలు ఎండిపోయి, రైతులు వలవలా ఏడుస్తున్న దృశ్యాలు రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. తాము కాంగ్రెస్‌కు ఓటేసి తప్పు చేశామని ఆదిలాబాద్‌లో రైతులు తమ చెప్పులతో తామే కొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఇలా అనేక మంది బాధపడుతున్న దృశ్యాలు నిత్యం సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయని చెప్పారు.

### కరెంట్ అడిగితేబొగ్గు లేదంటరా?

'కేసీఆర్ హయాంలో యాదాద్రి పవర్‌స్టేషన్ కట్టినం.. మిర్యాలగూడ వద్ద దామెరచెర్లలో కట్టినం. 4వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే బొగ్గు ఆధారిత విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని కట్టినం. ఇవాళ అన్ని కేంద్రాలను పక్కన పెట్టారు. 4వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంలో 400 మెగావాట్లు కూడా ఉత్పత్తి కావడం లేదు. ఎందుకని జగదీశ్‌రెడ్డి వెళ్లి అడిగితే సింగరేణి బొగ్గు ఇవ్వడం లేదని నెపం నెడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బొగ్గు ఎందుకు ఇవ్వడం లేదని కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో సింగరేణి హెడ్ క్వార్టర్స్ వెళ్లి అడిగితే ముఖ్యమంత్రే తమకే రూ.60 వేల కోట్లు బాకీ పడ్డారని, అవి ఇవ్వకుండా నెపం నెడుతున్నారని లోలోపల కుమిలిపోతున్నారని చెప్పారు.

రేవంత్ స్కామ్‌పై మోదీ మౌనం

రేవంత్‌రెడ్డి ఏ స్కామ్ చేసినా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇక్కడ ఏఐటీయూసీ గుర్తిం పు సంఘం ఉన్నా వాళ్లకు అడిగే ధైర్యం లేదని పేర్కొన్నారు. 'అందుకే కాంగ్రెస్ అరాచకం, రౌడీయిజం, వేధింపులు భరించ లేకనే కోల్‌బెల్ట్ తుపాకులతోనే తిరుగబడ్డది. సింగరేణి సమాఖ్య పేరిట ఆ రోజు శతఘ్నులై గర్జించింది ఇదే సింగరేణి గడ్డ. మళ్లీ కాంగ్రెస్ దోపిడీని తరిమికొట్టడానికి మీకున్న ఒకే ఒక అస్త్రం, మీకున్న ఒకే ఒక నాయకత్వం కేసీఆర్ మాత్రమేనని మీకు విజ్ఞప్తి చేస్తున్నా.. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏడాది లాభాల్లో వాటా పెంచుకుంటా పోయినం. కేసీఆర్ రాక ముందు లాభాల్లో వాటా 16శాతం ఉండే. కానీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 32 శాతం చెల్లించాం. మళ్లీ కాంగ్రెస్ వచ్చాక ఏం జరిగింది. 33 శాతం అని ఇచ్చింది 16 శాతం రెండో సంవత్సరం 34 శాతమని 12శాతమే ఇచ్చారు. ఇప్పుడు గులాబీ దండు గర్జిస్తేనే దెబ్బకు దయ్యం దిగివచ్చి దసరాకు లాభాల వాటా ఇస్తున్నరు. ఇది కూడా సరిగ్గా ఇవ్వకుంటే సింగరేణి బెల్ట్‌లో ఉండే ప్రతి ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తం.

ప్రతి మంత్రి ఇంటిని ముట్టడిస్తం. మీకు అన్యాయం జరిగితే వదిలి పెట్టమని చెబుతున్నా' అని చెప్పారు. సభలో మాజీ స్పీకర్ మధుసూదనా చారి, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధూకర్, దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, పోలీస్ హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, కటారి రేవతి, రామగుండం మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, పెద్దపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మమతారెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీశ్ రెడ్డి, కౌశిక్ హరి మూల విజయ రెడ్డి, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, పీటీ స్వామి, టీబీజీకేఎస్ నాయకులు మాదాసు రామమూర్తి, వడ్డేపల్లి శంకర్ నూనె కొమురయ్య, చెల్పూరి సతీశ్, అంతర్గాం పాలకుర్తి రామగుండం కార్పొరేషన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ తోడుదొంగలు..

బీజేపీ కాంగ్రెస్ దొందూ దొందేనని.. ఈ రెండు పార్టీలనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టంచేశారు. 'సింగరేణిలో కుంభకోణం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాస్తే ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిండు. సింగరేణిలో ఏదో జరిగిందట.. విచారణ జరుపమని కోరారు. దొంగా చీకటి ఒక్కటై ఒకరినొకరు కాపాడుకొనేందుకు సింగరేణిని ఇవాళ కొల్ల గొడుతున్నరు.' అని విమర్శించారు. ఈ ప్రభుత్వం సింగరేణికి రూ.60 వేల కోట్లు బాకీ ఉన్నది. మూడేండ్ల నుంచి ఒక్కపైసా ఇవ్వలేదు.. ఇప్పటివరకు రూ.4.50 లక్షల కోట్ల అప్పు చేసి ఏం చేశావని ఏం చేశారు. రాహుల్‌గాంధీకి మాత్రం నెలనెలా ఈఎంఐ మాత్రం కడుతున్నడు.. కానీ సింగరేణికి ఇచ్చేందుకు పైసలు లేవా?' అని నిలదీశారు. మూడేళ్ల నుంచి కమీషన్లు, పర్సంటేజీలు, దందాలు చేయడం తప్ప సింగరేణిని పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. సింగరేణిలో ప్రతిపైసా కార్మికుడి చెమట.. నెత్తురు. ఇలాంటి సింగరేణితో ఆడుకుంటున్న రేవంత్‌రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని హెచ్చరించారు. దోపిడీ జరుగుతుంటే సింగరేణిలో 49శాతం వాటా ఉన్న కేంద్రం ఏం చేస్తున్నదని ప్రశ్నించారు.

# అవసరాలకు అనుగుణంగా సంక్షేమపథకాల అమలు

**తెలంగాణలో పుట్టడమే అదృష్టంగా భావించేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం, నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ప్రజా దీవెన, అమ్రాబాద్ :** రాష్ట్రంలో రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా విద్యుత్‌లో ప్రజలను వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని. ఒక్క అచ్చంపేట నియో జకవర్గంలో ఇప్పటికే కొత్త ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ లైన్ల కోసం సుమారు రూ.75 కోట్లు వెచ్చించామని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం నాగర్కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్లో అచ్చంపేట ఎమ్మె ల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను తీవ్రంగా లూటీ చేశారని, తాము అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పుట్టడమే అదృష్టంగా భావించేలా ప్రతికుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం ప్రజలను చైతన్యం చేయడం వల్లే నేడు రాష్ట్రంలో ప్రజా పాలన సాధ్యమైందన్నారు. ఈ పర్యటనలో భాగంగా మన్న నూర్ లో రూ.53.78 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించ నున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు 53 లక్షల మందికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించా రు. అచ్చంపేట ప్రాంతాన్ని భవిష్యత్తులో ప్రధాన రవాణా కూడలిగా తీర్చిదిద్దడంతో పాటు, నల్లమల అటవీ ప్రాంతంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి రూ.30 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, కలెక్టర్ అదర్శ సురచి, ఎస్సీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

### అచ్చంపేటకు రూ.150 కోట్లతో విద్యుత్ వసతులు

విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా అందిస్తూ, మెరుగైన సేవలు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులను ఆదేశంగారు. అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి సుమారు రూ.150 కోట్లతో చర్యలు చేపడుతున్నా మన్నారు. అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వీపాటిల్, ఎమ్మెల్సీకూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్ట ర్ వంశీకృష్ణ కలెక్టర్ ఆదర్శ్ సురభి, సబ్ కలెక్టర్ సలోని చాబ్రా తో కలిసి విద్యుత్ శాఖ అధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా సూచిం చారు. వ్యవసాయం, తాగునీటి అవసరాలకు అనుగుణంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా నాణ్యతా నిర్వహణకు ఐఎస్ఓ 9001, సమాచార భద్రతకు ఐఎస్ఓ 27001, స్టోర్స్ నిర్వహణకు జపనీస్ 5ఎస్, వినియో గదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నందుకు క్వాలిటీ మార్క్ రికగ్నేషన్ పత్రాలు అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంస్థ సీఎండీ జితేష్ వి. పాటిల్కు అందించారు. కార్యాలయా లు, వివిధ విభాగాల్లో రికార్డుల నిర్వహణ, అంతర్గత నియంత్రణ, పర్యవేక్షణ, పనితీరు మెరుగుదలకు చేపట్టిన చర్యలకు ఐఎస్ఐ9001 గుర్తింపు లభించినట్లు సంస్థ వివరించింది. ఐటీ నెట్వర్క్, కీలక సమాచారం పరిరక్షణ, సమాచార ప్రాప్యతపై నియంత్రణ, సైబర్ ముప్పుల నిర్వహణలో ప్రమా ణాలు పాటిస్తున్నందుకు ఐఎస్ 27001 ధ్రువీకరణ దక్కిందని తెలిపింది. విద్యుత్ పరికరాలు, సామగ్రిని క్రమబద్ధంగా నిల్వ చేయడం, పరిశుభ్రత, ప్రమాణీకరణ, క్రమశిక్షణకు ప్రాధాన్య మిస్తూ స్టోర్స్ లో జపనీస్ .ఎస్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొంది. అవసరమైన సామగ్రిని సులభంగా గుర్తించి, సకాపనుల్లో జాప్యాన్ని తగ్గించేందుకు ఈ విధానం దోహదపడు లంలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నిర్వహణ తుందని వివరించింది. వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయ సేవలందించేందుకు గత ఐదేళ్లుగా చేస్తున్న కృషికి స్వానిటీ మార్క్ గుర్తింపు లభించింది.

# కళ్లకు కట్టేవిధంగా సాంకేతిక నమూనా

**గ్లోబల్ సమ్మిట్ 2.0ను గొప్పగా నిర్వహించేందుకు ప్రతిపాదనలు**

**రామప్ప గుడి వైభవాన్ని, సాంకేతికతను కళ్లకు కట్టే నమూనా**

**కాకతీయ కళాతోరణం, ఖిల్లాల వివరాలు..**

**మేడారం జాతర, బతుకమ్మ, పేరిణి, తెలంగాణ సంప్రదాయ వాద్యాల విశేషాలు**

**మూసీ పునరుజ్జీవం, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులపై ప్రదర్శనలు**

**32 పేజీలతో'గ్లోబల్ సమ్మిట్-తెలంగాణ పెవిలియన్' కాన్సెప్ట్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించతలపెట్టిన 'ఇన్వెస్ట్ గ్లోబల్ సమ్మిట్-2.0'లో తెలంగాణ వైభవాన్ని కళ్లకు కట్టేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. సదస్సుకు వచ్చే అతిథులు, పారిశ్రామికవేత్తలు, విదేశీ ప్రతినిధులకు రాష్ట్ర చరిత్రను తెలియజేయనుంది. ఇందుకోసం 5 విభాగాలను ప్రధానంగా ఎంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి, కళలు, నిర్మాణ వైభవంతో పాటు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళిక, మూసీ పునరుజ్జీవనం వరకు.. అన్నింటినీ వివరించే ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి 'గ్లోబల్ సమ్మిట్ 2.0 – తెలంగాణ పెవిలియన్ కాన్సెప్ట్' పేరుతో 32 పేజీలతో కూడిన నివేదికను సంబంధిత అధికారులు రూపొందించారు. ఈ నివేదికను త్వరలో ప్రభుత్వానికి సమర్పించనున్నారని, ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే పనులు మొదలుపెట్టే అవకాశం ఉందని తెలిసింది. ప్రతిపాదిత కాన్సెప్ట్ 'ఆంధ్రజ్యోతి'కి లభించింది. దాని ప్రకారం..

### తాకి చూసి.. అనుభూతి పొందేలా..

ఈసారి సమ్మిట్‌ను నిరుటి కంటే భిన్నంగా నిర్వహించాలని, పెట్టుబడులను అధికంగా రాబట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే.. సమ్మిట్ కానట్స్పప్టను విభిన్నంగా, వినూత్నంగా రూపొందించారు. ఫొటోలు, నమూనాలు, సమాచార బోర్డులకే పరిమితమయ్యే ప్రదర్శనలకు భిన్నంగా.. సందర్శకులు స్వయంగా తాకి చూడగలిగేలా, అనుభూతి పొందేలా వినూత్న ఏర్పాట్లు చేయాలనే ప్రతిపాదనను ఈ కానట్స్పట్లో పొందుపరిచారు. పెవిలియన్ లోకి అడుగుపెట్టగానే తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా కాకతీయ కళాతోరణం తరహా భారీ ప్రవేశ ద్వారాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. రాతి శిల్పాలు, అలంకరణలు, ఇండో- యూరోపియన్ శైలిలో ఆర్చ్‌లు, జరోఖా బాల్కనీలతో ఈ ప్రవేశ ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సందర్శకులు ఫొటోలు తీసుకునేందుకు ప్రత్యేక ప్రదేశాలనూ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రాచీన నాగరికతకు వారసత్వంగా నిలిచిన తెలంగాణ.. ఆధునిక రాష్ట్రంగా సాధిస్తున్న ప్రగతిని ఒకే ప్రాంగణంలో పరిచయం చేసేలా ఈ విభాగాన్ని రూపొందించనున్నారు.

### రామప్ప గుడి నిర్మాణ రహస్యాలు..

తెలంగాణ చారిత్రక కట్టడాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని పెవిలియన్ లో ప్రధాన ఆకర్షణగా చూపించనున్నారు. ఆ ఆలయ నిర్మాణంలో ఉపయోగించిన తేలికపాటి ఇటుకలు, పునాది సాంకేతికత గురించి సందర్శకులకు వివరించేందుకు ప్రత్యేక నమూనాలను రూపొందించాలని కాన్సెప్ట్ నివేదికలో ప్రతిపాదించారు. ఇందులో భాగంగా నీటిలో తేలే

# పాలమూరులో పారుతోన్న రేవంత్ ప్రభుత్వ పాపాలు

**రైతు కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు.**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సీఎం ఉన్నా ఎలాంటి అభివృద్ధి లేదు**

**జోగులాంబ గద్వాల జిల్లాలో ఎండిన పంటలను పరిశీలించిన హరీష్ రావు**

**గట్టు సబ్ స్టేషన్ సందర్శన విద్యుత్ సరఫరా తీరుపై ఆరా**

**ప్రజా దీవెన, మహబూబ్‌నగర్ :** ఉమ్మడి పాలమూరు జిల్లాకు రేవంత్‌రెడ్డి రూపంలో గ్రహణం పట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నీళ్లు ఎత్తకపోవడం, కరెంట్ ఇవ్వకపోవడంతో మళ్లీ పాలమూరుకు ఈ రేవంత్ సర్కార్ కరువును తెచ్చి పెట్టిందని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు కట్టిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వలసలను వాపస్ తెచ్చారని చెప్పారు. కానీ, అసమర్థ విధానాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజలను మళ్లీ వలసల పాలు చేశారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి.. చెప్పినట్టే పాత వ లసల రోజులు తీసుకొచ్చాడని ఎద్దేవా చేశారు. గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామంలో దాదాపు 40 దళిత కుటుంబాలు పొట్టచేత పట్టుకొని కూలిపనుల కోసం పక్క రాష్ట్రమైన కర్ణాటకకు వలస వెళ్లడమే అందుకు నిదర్శనమని గుర్తుచేశారు. వారు ఘోర ప్రమాదానికి గురవగా, వారిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. పలువురు తీవ్రగాయాలపాలయ్యారు. ఈ మేరకు బుధవారం ఇందువాసి గ్రామానికి వెళ్లిన హరీశ్‌రావు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో తాను ఇక్కడికి వచ్చానని చెప్తూ, మృతుల కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థికసాయం అందజేశారు. గాయపడిన వారికీ తక్షణసాయంగా అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

### రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలి

ప్రభుత్వం వెంటనే మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తీవ్రంగా గాయపడిన వారికి ప్రభుత్వం తరఫున మెరుగైన పూర్తి ఉచిత వైద్యం అందిస్తూనే తగిన ఆర్థికసాయం అందించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాకు చెందిన పేద దళిత కుటుంబాలు పక్క రాష్ట్రానికి వలసపోయి ఇంత ఘోర ప్రమాదానికి గురైతే, ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ గానీ, ప్రభుత్వం గానీ కనీసం స్పందించలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు సర్కార్ నుంచి నయాపైసా ఆర్థిక సాయం అందలేదని, సరైన వైద్యం అందక, చేతిలో డబ్బులేక దవాఖానల్లో క్షతగాత్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎంకు సోయి లేకుండా పోయిందని మండిపడ్డారు. ఇదే జిల్లాలో ఇద్దరు మంత్రులున్నా, ఏ ఒక్క మంత్రి కూడా బాధితులను పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పారు.

### గట్టు సబ్‌స్టేషన్, ఎండిన పొలాల పరిశీలన

గట్టు మండల కేంద్రంలోని 33 కేవీ సబ్‌స్టేషన్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. రైతులతో కలిసి ఆయన సబ్‌స్టేషన్‌లో లాగ్ బుక్‌లను పరిశీలించి విద్యుత్తు సరఫరా వేళలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు గట్టు మండలంలోని నెట్టెంపాడు ప్రాజెక్టు కింద నీటిని విడుదల చేయకపోవడంతో ఎండిన పంట పొలాలను హరీశ్‌రావు పరిశీలించారు. ఏపుగా పెరిగిన వరి నీళ్లు లేక ఎండిపోయిందని, సర్కార్ సక్రమంగా నీళ్లిచ్చి ఉంటే పంట చేతికొచ్చేదని ఈ సందర్భంగా హరీశ్‌రావుతో రైతులు ఏకరువు పెట్టారు. దేవరకద్ర నియోజకవర్గంలో చెక్‌డ్యామ్‌లు కూల్చివేసిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని హరీశ్‌రావు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

### కొడంగల్ రైతులకు బేడీలు వేసిన సీఎం: హరీశ్

రేవంత్‌రెడ్డి సొంత గడ్డకే తీరని ద్రోహం చేసిన పాలమూరు ద్రోహి అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్‌లో భూములు ఇవ్వమన్న రైతుల చేతులకు బేడీలు వేయించాడని, మక్తల్‌లో పంట ఎండిపోతున్నదని జూరాల నుంచి సాగునీరు అడిగినందుకు 14 మంది రైతులపై నాన్-బెయిలబుల్ కేసులు పెట్టించాడని విమర్శించారు.



# ఏడో బ్లాక్ బ్లాస్టింగ్ చేయాల్సిందే

**సాంకేతిక పర్యవేక్షణ కమిటీ నిర్ణయం**

**అన్నారం, సుందిళ్ల 'స్టిల్లింగ్' విస్తరణ**

**డిజైన్లు వెట్టింగ్ చేయించాకే పనులు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ ఏడో బ్లాకును పూర్తిగా తొలగించి.. దాని స్థానంలో కొత్తగా కట్టుకోవడమే మేలని బ్యారేజీ సాంకేతిక పర్యవేక్షణ (ఓవర్ సైట్) కమిటీ నిర్ధారణకు వచ్చింది. బుధవారం న్యూఢిల్లీలోని జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (ఎన్డీఎస్ఏ) కార్యాలయంలో చైర్మన్ సమీర్ కుమార్ శుక్లా అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్, ఈఎన్సీ (జనరల్) ఓ.వి. రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శి (సాంకేతిక) కె. శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ప్రాథమిక డిజైన్లు, మూడు బ్యారేజీలకు నిర్వహించిన పరీక్షల ఫలితాలను తెలంగాణ అధికారులు కమిటీకి వివరించారు. బ్యారేజీల భద్రత, సాంకేతిక అంశాలపైనా చర్చించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో 'స్టిల్లింగ్ బేసిన్' (గేట్ల నుంచి దూకే నీటి వేగాన్ని తగ్గించి, బ్యారేజీ దిగువ భాగం కోతకు గురికాకుండా కాపాడే నిర్మాణం) విస్తరణ పనులు చేపట్టాలని కమిటీ స్పష్టం చేసింది. 2023 అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీలోని బ్లాక్-7 కుంగిపోవడం తెలిసిందే. దీంతో మరమ్మతుల డిజైన్లను పరిశీలించేందుకు సాంకేతిక పర్యవేక్షణ కమిటీని (టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ--టీఓసీ) వేశారు. బ్లాక్--7లోని కొన్ని పిల్లర్లకు తీవ్ర పగుళ్లు ఏర్పడటంతోపాటు, రాఫ్ట్ భాగం నదీ గర్భంలోకి కుంగిపోయింది. దీంతో దెబ్బతిన్న భాగాలకు మరమ్మతులు చేయడం కంటే.. పూర్తిగా తొలగించి, మళ్లీ కొత్తగా నిర్మించడమే మేలన్న అభిప్రాయానికి కమిటీ భేటీలో వచ్చారు. దెబ్బతిన్న పిల్లర్లను 'డైమండ్ సా'తో కత్తిరించి తొలగించనున్నారు. ఇందుకు సంబంధించి డ్రాయింగ్‌లను 15 రోజుల్లోగా సిద్ధం చేయాలని.. డిజైన్లు వెట్టింగ్ చేయించుకున్న (నిపుణులతో పరిశీలన, ఆమోదం) తర్వాత పునర్‌నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. బ్లాక్-7లో దెబ్బతిన్న భాగాలను తొలగించి, మళ్లీ కట్టడానికి ఏడాది నుంచి రెండేళ్లదాకా సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణ డిజైన్లకు సూత్రప్రాయ ఆమోదం లభించినట్లు సమాచారం. ఈ బ్యారేజీల్లో స్టిల్లింగ్ బేసిన్ విస్తరణ, డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టాలని గుర్తించారు.

# వంటగదిలోకి 'ఎల్ నినో'

**వర్షాభావంతో తగ్గిన పంట దిగుబడులు, కూరగాయల ఉత్పత్తి..**

**పెరిగిన నిత్యావసరాల ధరలు.. ఇబ్బందుల్లో పేద, మధ్య తరగతి ప్రజలు..**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకొనే బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు హడలెత్తిస్తున్నాయి. వంటింటి సరుకుల రేట్లు అమాంతం పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు విలవిల్లాడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంది. వర్షాలు సరిగా పడక జలాశయాల్లో నీరు అడుగంటిపోతోంది. ఫలితంగా పంటల దిగుబడి తగ్గి, నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ప్రధానంగా నీటి లభ్యత లేక ఈసారి వరి దిగుబడి బాగా తగ్గిపోయింది. పప్పు ధాన్యాల ఉత్పత్తి ఆశించిన మేరకు లేకపోవడంతో వ్యాపారులు ఉన్నవాటిపై అడ్డగోలుగా రేట్లు పెంచుతున్నారు. గత నెలలో హోల్‌సేల్‌లో కిలో రూ.65 ఉన్న హెచ్‌ఎంటీ జైశ్రీరాం బియ్యం ధర ప్రస్తుతం రూ.95కి చేరింది. ఒక్క నెలలో రూ.30 పెరుగుదల. కిలో రూ.45 ఉన్న సోనామసూరి రైస్ తాజాగా హోల్‌సేల్‌లో రూ.70 పలుకుతోంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ గణాంకాల ప్రకారం.. తెలంగాణలో జూలై-సెప్టెంబరు మధ్య రిటైల్ బియ్యం ధరలు 13.3 శాతం పెరిగాయి. కిరాణం దుకాణాల్లో బియ్యం రేట్లే కాదు.. పప్పుల ధరలు సైతం పైపైకి ఎగబాకుతున్నాయి. సెప్టెంబరులో హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో శనగపప్పు ధర రూ.76 ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.96కు పెరిగింది. అలాగే రూ.96 ఉన్న కిలో పెసరపప్పు ధర రూ.110కి పెరిగింది. కందిపప్పు, చక్కెర, ధనియాలు, జీలకర్ర, సర్ఫ్‌లు, సబ్బులు.. అన్నీ పెరిగాయని చాదర్‌ఘాట్‌లోని హోల్‌సేల్ వ్యాపారి జగన్‌మోహన్ తెలిపారు. పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులయ్యింది. హైదరాబాద్ నగరంలో నలుగురు ఉండే ఒక సాధారణ కుటుంబానికి నెలకు బియ్యం, ఉప్పు, పప్పులకు రూ.5000, పాలు, కూరగాయలకు రూ.3,000, ఇతర అవసరాలకు రూ.1500 చొప్పున సగటున రూ.9,500 వరకు ఖర్చవుతోంది. అయితే, పెరిగిన ధరలతో ప్రస్తుతం రూ.12వేలు అయినా సరిపోవటం లేదని ముషీరాబాద్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి వంశీ తెలిపారు. ఉద్యోగరీత్యా తాను హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు వచ్చానని, భార్య, ఇద్దరు పిల్లలతో జీవిస్తున్నానని, నెలవారీ బడ్జెట్ పెరిగిపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నానని వాపోయారు. నెలలో సగం రోజులకే పర్సు ఖాళీ అవుతుండడంతో స్నేహితుల దగ్గరి నుంచి అప్పు తీసుకుని కుటుంబ పోషణను నెట్టుకురావాల్సి వస్తోందన్నారు. దసరా సెలవుల్లో వినోదం, విహార యాత్రలకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్న వారు వాటిని వాయిదా వేసుకుంటున్నారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాలు కూడా తామేం తీసిపోం అన్నట్లుగా ధరల పెరుగుదలలో నిత్యావసరాలతో పోటీ పడుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఏసీల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్ పరిశోధన సంస్థ డిజిటల్‌స్టాక్.ఏఐ గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది జనవరి-సెప్టెంబరు మధ్య ఆన్‌లైన్‌లో ల్యాప్‌టాప్‌ల సగటు విక్రయ ధరలు 32శాతం, ఏసీల ధరలు 11 శాతం, స్మార్ట్‌ఫోన్ల ధరలు 7శాతం, వాషింగ్ మెషిన్ల రేట్లు 3 శాతం పెరిగాయి. గతేడాది అక్టోబరు నెల పండుగ విక్రయాలతో పోల్చితే ఈ ఏడాది అక్టోబరులో ల్యాప్‌టాప్‌ల సగటు ధరలు 41శాతం, స్మార్ట్‌ఫోన్ల ధరలు 10 శాతం అధికంగా ఉన్నాయి. రాగి, ఉక్కు, అల్యూమినియం, ప్లాస్టిక్ వంటి ముడి పదార్థాలు, మెమరీ చిప్‌లు తదితర ఎలక్ట్రానిక్ భాగాల ధరలు అధికం కావడంతో రేట్లు అనివార్యంగా పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

### ఆర్టీసీ స్పెషల్ బస్సుల్లో అదనపు చార్జీలు

పెరిగిన ఈ ధరలతో సామాన్యుల జీవితం ఇప్పటికే భారం కాగా, పండుగలకు ఊళ్లకు వెళ్దామనుకుంటే ఆర్టీసీ బస్సుల్లో పెరిగిన టికెట్ల ధరలు ఆ భారాన్ని మరింత పెంచుతున్నాయి. బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి స్పెషల్ బస్సుల పేరుతో 50 శాతం అదనపు చార్జీలు వ సూలు చేస్తున్నారంటూ ప్రయాణికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మరో 15-20 రోజుల్లో రాష్ట్రంలో వర్షాలు పడకపోతే ఆహారధాన్యాల ధరలు మరో 10-20 శాతం పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఏటా పండుగల సీజన్‌లో నిత్యావసరాల వినియోగం పెరుగుతుందని, ఈసారి డిమాండ్ 30 శాతం వరకు తగ్గిందని తెలిపారు. కాగా సరుకుల అక్రమ నిల్వలను అరికడితే ధరలు కొంతమేరకు సాధారణస్థితికి చేరుకుంటాయని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువరు అభిప్రాయపడుతున్నారు.

# రైల్వే ఉద్యోగులకు ఉత్పాదక బోనస్

**11,40,770 మందికి అందనున్న 78 రోజుల వేతనం**

**ఐడీబీఐలో వాటా విక్రయానికి ఆమోదం**

**మరో ఐదేళ్ల పాటు ఎన్ఎస్ఏపీ అమలుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం**



**న్యూఢిల్లీ:** రైల్వే ఉద్యోగులకు రూ.2,010 కోట్ల ఉత్పాదకత ఆధారిత బోనస్ (పీఎల్బీ) చెల్లించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపుపై ఉత్కంఠ కొనసాగుతోంది. పండుగల సమయంలో ఉద్యోగులకు ఆర్థిక ప్రోత్సాహకం అందించడంతో పాటు, రైల్వే రంగంలో పనిచేస్తున్న సిబ్బంది కృషిని గుర్తించడం ఈ నిర్ణయం లక్ష్యంగా పేర్కొనబడింది. దేశవ్యాప్తంగా 11,40,770 మంది అర్హులైన రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనానికి సమానమైన బోనస్ అందనున్నది. సాధారణంగా రైల్వేలో అర్హులైన నాన్-గెజి టెడ్ ఉద్యోగులకు ఉత్పాదకత, పనితీరు ఆధారంగా ఈ బోనస్ చెల్లిస్తారు. ట్రాక్ మెన్, లోకో పైలట్లు, రైలు మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, ఇతర అర్హులైన సిబ్బంది ఈ పథకం పరిధిలోకి వస్తారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,009.61 కోట్లు కేటాయించింది. ఒక్కో అర్హుడైన ఉద్యోగికి గరిష్టంగా రూ.17,951 బోనస్ లభించనుంది. ఇలాఉండగా, 2026 జూలై 1 నుంచి అమల్లోకి రానున్న కరువు భత్యం పెంపుపై కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నిరీక్షణ మరింత పెరిగింది. బుధవారం నాటి కేంద్ర మంత్రివర్గం దీనికి సంబంధించి మళ్లీ ఎలాంటి ప్రకటన చేయం "పోవడమే ఇందుకు కారణం. జాతీయ సామాజిక సహాయ పథకం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన వివిధ పింఛను పథకాల పేర్లను మార్చాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే, దివ్యాంగుల పింఛను మొత్తాన్ని కూడా పెంపునకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రివర్గ ప్రకటన ప్రకారం, దివ్యాంగజన్ పెన్షన్ పథకం కింద లభించే సహాయం ఇకపై 0-79 ఏళ్ల వయస్సు వారికి రూ.375 గానూ, 80 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు వారికి రూ.625గామా ఉంటుంది. జాతీయ సామాజిక సహయ కార్యక్రమం ఐదేళ్ల పొడిగింపుజాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) అమలును 2026-27 నుంచి 2030-31 వరకు మరో బదెళ్లు కొనసాగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.53,428 కోట్ల వ్యయాన్ని ప్రతిపాదించింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, ఈ పథకంలో భాగంగా అమలవుతున్న కొన్ని పెన్షన్ పథకాల పేర్లలోనూమార్పులు చేయాలని నిర్ణయించింది.

### ఐడీబీఐ బ్యాంకులో వాటా విక్రయానికి ఆమోదం

ఐడీబీఐ బ్యాంకులో 60.72 శాతం వాటాను ఫెయిర్ ఫ్యాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్కు విక్రయించే ప్రతిపాదనకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ లావాదేవీ విలువ సుమారు రూ.52. 877 కోట్లుగా పేర్కొన్నాయి. ఈ నిర్ణయం బ్యాంకు యాజమాన్య నిర్మాణంలో కీలక మార్పునకు దారితీయనుంది. ఈ లావాదేవీలో భారత ప్రభుత్వం వద్ద ఉన్న 30.48 శాతం వాటా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న 30.24 శాతం వాటా విక్రయం కలిసి ఉన్నాయి. ఈ విక్రయం తర్వాత, ప్రభుత్వానికి 15 శాతం, ఎల్ఐసికి 19 శాతం వాటా ల బ్యాంకులో మిగిలి ఉంటాయి.

# నిరసనలతో వ్యాపారాలు విలవిల!

**ప్రధాని, సీజేఐ, రాహుల్‌గాంధీకి.. వాణిజ్య, పారిశ్రామిక సంస్థల లేఖలు**

**న్యూఢిల్లీ :** సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో జరుగుతున్న నిరసనలు, వాటివల్ల ప్రజల రాకపోకలపై విధిస్తున్న ఆంక్షల కారణంగా తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వివిధ వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశాయి. ప్రతి సంస్థ హక్కులను తాము గౌరవిస్తున్నామని.. అయితే ప్రస్తుత పండుగల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని.. నిరసనల తీరు, అవి చేపట్టే సమయం వల్ల తమ వ్యాపారాలు ప్రభావితం కాకుండా చూడాలని కోరాయి. ఈ మేరకు ప్రధాని మోదీ, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీలకు గత మూడ్రోజుల్లో వేర్వేరుగా లేఖలు రాశాయి. న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) బుధవారం ప్రధానికి లేఖ రాసింది.వాణిజ్య ప్రదేశాల్లో స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా తమకు రక్షణ కల్పించాలని కోరింది. సర్‌కు వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళనలను విరమించుకోవాలని రాహుల్‌గాంధీకి ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) లేఖ రాసింది.

## విమానాల్లో ఆ మోడల్ పవర్ బ్యాంకులపై నిషేధం

**న్యూఢిల్లీ :** ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 'మోబికిన్స్ ఎమ్‌కే-పీబీ-04' మోడల్ పవర్ బ్యాంకులను విమానాల్లో వాడటంతో పాటు, రవాణా చేయడాన్ని నిషేధిస్తూ డీజీసీఏ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పవర్ బ్యాంకుల వల్ల ఇటీవల చోటుచేసుకున్న ప్రమాద ఘటనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. భారత్‌కు వచ్చే, భారత్ నుంచి వెళ్లే, దేశీయంగా నడిచే ఏ విమానంలోనూ దీనిని లగేజీలో కానీ, కార్గో రూపంలో గానీ తీసుకెళ్లకూడదని పేర్కొంది.

## యూట్యూబర్ ధ్రువ్ రాఠీకి ఢిల్లీ కోర్టు సమన్లు

**న్యూఢిల్లీ :** ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీకి ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. దాదాపు 8ఏళ్ల క్రితం నాటి పరువు నష్టం కేసులో తాజాగా చర్యలు తీసుకుంది. 2018లో 'బీజేపీ ఐటీ సెల్ పార్ట్-2' పేరుతో ధ్రువ్ రాఠీ ఓ వీడియోను తన యూట్యూబ్ చానల్‌లో పోస్టు చేశారు. ఇందులో ధ్రువ్ రాఠీ చేసిన ఆరోపణలు తన పరువుకు నష్టం కలిగించాయంటూ బీజేపీ ఐటీ సెల్‌కే చెందిన వికాస్ పాండే అప్పుడే కోర్టును ఆశ్రయించారు. అయితే, అప్పట్నుంచి ధ్రువ్ రాఠీ విదేశాల్లోనే నివసిస్తుండటంతో ఆయనకు సమన్లు అందజేయలేదు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో రిటైర్డ్ శాస్త్రవేత్తకు 1.25కోట్ల బురిడీ!

**అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్టు**

**11మంది నిందితుల అరెస్ట్**

**దేశంలో రూ.73 కోట్ల మేర సైబర్ నేరాలతో సంబంధం**

**ఏపీకి చెందిన వృద్ధుడి కేసులో రూ. 7.25కోట్లు ఫ్రీజ్**



**న్యూఢిల్లీ :** డిజిటల్ అరెస్ట్ పేరుతో ఓ రిటైర్డ్ శాస్త్రవేత్త నుంచి ఏకంగా రూ.1.25కోట్లు కాజేసిన అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టును ఢిల్లీ పోలీసులు రట్టు చేశారు. ఈ దందాకు సంబంధించి కాంబోడియా, ఆగ్నేయాసియా దేశాల హ్యాండ్లర్లతో సంబంధాలున్న 11 మంది కేటుగాళ్లను అరెస్ట్ చేశారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖలో డైరెక్టర్‌గా పనిచేసి ఢిల్లీలో విశ్రాంత జీవనం గడుపుతున్న ప్రదీప్ కుమార్ దాస్(69)కు ఆగస్టు 14న ఓ ఫోన్‌కాల్ వచ్చింది. ఎన్ఐఏ అధికారులమంటూ మాట్లాడిన గుర్తు తెలియని వ్యక్తులు.. ఆయన వివరాలు ఉపయోగించి పెద్దఎత్తున మనీలాండరింగ్ జరిగిందని, అరెస్ట్ చేస్తామని భయపెట్టారు. కేసు నుంచి బయటపడాలంటే తమ ఖాతాల్లో డబ్బులు వేయాలన్నారు. ప్రదీప్ కుమార్ రూ.1.25కోట్లను నిందితులు చెప్పిన 3అకౌంట్లకు బదిలీ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగానికి చెందిన ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ అండ్ స్ట్రాటిజిక్ ఆపరేషన్స్ యూనిట్ రంగంలోకి దిగింది. నిందితుల ఖాతాలు, టెలిగ్రామ్ చాట్లను విశ్లేషించగా.. ఈ ముఠాకు వివిధ రాష్ట్రాల్లో 78 సైబర్ ఫిర్యాదులతో సంబంధమున్నట్లు, మొత్తం రూ.73కోట్ల మేర అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధారించారు. ఏపీలోని విజయవాడకు చెందిన 79ఏళ్ల వృద్ధుడి నుంచి కాజేసిన రూ. 7.25కోట్లను స్తంభింపచేయగలిగారు.

# హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు ట్రంప్ సర్కారు షాక్

**వారికి ఇచ్చే 'ఈఏడీ' రెన్యువల్ దరఖాస్తులపై 540 రోజుల ఆటోమేటిక్ పొడిగింపు రద్దు**




**వాషింగ్టన్ :** విదేశాల నుంచి అమెరికా వచ్చి ఉద్యోగాలు చేసుకుంటున్నవారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ వస్తున్న ట్రంప్ సర్కారు.. తాజాగా వారి పాలిట పిడుగుపాటులాంటి మరో నిర్ణయం తీసుకుంది. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు ఉద్యోగం చేసుకోవడానికి వీలు కల్పించే 'ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఈఏడీ)' పునరుద్ధరణ దరఖాస్తులపై ప్రస్తుతం ఉన్న 540 రోజుల ఆటోమేటిక్ పొడిగింపు వెసులుబాటును శాశ్వతంగా రద్దు చేసింది. హెచ్-1బీ వీసాదారుల్లో అత్యధికులు భారతీయులే కాబట్టి.. ఈ నిర్ణయం ప్రభావం భారతీయులపై గణనీయంగా పడనుంది. అసలేమిటీ 'ఈఏడీ' అంటే.. హెచ్-1బీ, హెచ్2, హెచ్3 వీసాలపై అమెరికాలో పనిచేస్తున్నవారి జీవిత భాగస్వాములకు హెచ్4 వీసా ఇస్తారు. వారు కూడా అక్కడ పనిచేసుకునే వీలు కల్పిస్తూ.. 2015లో ఒబామా సర్కారు ఈ 'ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్' విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనికి నిర్ణీత కాలపరిమితి ఉంటుంది. తమ జీవితభాగస్వామి హెచ్-1బీ వీసా ఎంతకాలం ఉంటుందో అంతకాలం మాత్రమే ఈఏడీపై పనిచేసే వీలుంటుంది. ఈలోగా అది ముగిసిపోతుంటే.. వారు దాన్ని పొడిగించాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకుంటారు. ఆ దరఖాస్తు ప్రాసెస్ అయ్యేలోపు కాలపరిమితి ముగిసిపోతే వారు ఉద్యోగం చేసుకునే అవకాశం ఉండదు. అందుకే బైడెన్ హయాంలో... ఇలా కాలపరిమితి ముగిసిపోయేలోపే రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి 540 రోజుల ఆటోమేటిక్ ఎక్స్‌టెన్షన్ వెసులుబాటు కల్పించారు. అంతకుముందు అది 180 రోజులే (అంటే ఆర్నెల్లపాటే) ఉండేది. బైడెన్ హయాంలో దాన్ని పెంచి.. పాత ఈఏడిపైనే మరో ఏడాదిన్నరపాటు వారు ఉద్యోగం చేసుకునే అవకాశం ఇచ్చారు. దాన్ని రద్దు చేస్తూ గత ఏడాది తాత్కాలిక నిర్ణయం తీసుకున్న ట్రంప్ సర్కారు.. ఇప్పుడు శాశ్వతంగా తొలగిస్తున్నట్టు ప్రకటించింది. దీని అమలుకు కటాఫ్ తేదీని 2025 అక్టోబరు 30గా నిర్ణయించింది. అంటే.. గత ఏడాది అక్టోబరు 30 తర్వాత ఈఏడీ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నవారందరికీఈ రద్దు నిర్ణయం వర్తిస్తుందన్నమాట. అంతకు ముందు దరఖాస్తు చేసుకున్నవారికి మాత్రం పాత విధానం ప్రకారమే 540 రోజుల ఆటోమేటిక్ పొడిగింపు లభిస్తుంది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...




# నల్లగొండ మహిళా కోర్టు సంచలన తీర్పు

## వివాహిత పై అత్యాచారశీ కేసులో నిందితు డికి 20 ఏళ్ల కఠిన కారాగారశిక్ష

**ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్ :** మహిళపై అత్యాచారం, అపహ రణ, దోపిడీకి పాల్పడిన నిందితు డికి నల్లగొండ మహిళా కోర్టు కఠి న శిక్ష విధించింది. వాడపల్లి పో లీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నిందితుడు బానోత్ శ్రీను అలియాస్ చిన్నా (35)కు మొత్తం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వే ల జరిమానా విధిస్తూ న్యాయస్థా నం తీర్పు వెలువరించింది. మ హిళలపై నేరాలకు పాల్పడేవారికి చట్టప్రకారం కఠిన చర్యలు తప్ప వనే విషయాన్ని ఈ తీర్పు మరో సారి స్పష్టం చేసింది.

### ప్రయాణం మధ్యలో దారుణం

2019లో జరిగిన ఈ ఘటన వివ రాల ప్రకారం.. నిందితుడు టాటా ఏస్ వాహనంలో భార్యాభర్తలను వారి గమ్యస్థానానికి తీసుకెళ్తున్న సమయంలో, వారు దిగాల్సిన ప్ర దేశానికి చేరుకోగానే భర్త వాహ నం దిగాడు. అదే అదనుగా భా వించిన నిందితుడు వాహనం త లుపు మూసి వివాహితను బల వంతంగా తనతో పాటు తీసుకెళ్లి అపహరించాడు. అనంతరం ఆ మెను బెదిరించి అత్యాచారానికి పాల్పడటంతో పాటు, ఆమె వద్ద ఉన్న ఆభరణాలను దోచుకుని మార్గమధ్యలో వదిలేసి పరార య్యాడు.

### మూడు సెక్షన్ల కింద శిక్షలు

బాధితురాలి ఫిర్యాదు మేరకు వాడపల్లి పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు. నే రం నిరూపించేందుకు అవసరమై న ఆధారాలను సేకరించి న్యాయ స్థానంలో సమర్పించారు. విచార ణ అనంతరం నల్లగొండ మహిళా కోర్టు కమ్ ×ం అదనపు జిల్లా, సె షన్స్ న్యాయస్థానం నిందితుడికి వివిధ సెక్షన్ల కింద శిక్షలు విధిం చింది.

### ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా

ఐపీసీ సెక్షన్ 376 ప్రకారం పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10,000 జరిమానా తో పాటు ఐపీసీ సెక్ష న్ 392 ఐదేళ్ల కఠిన కారాగార శి క్ష, రూ.5వేల జరిమానా, మొత్తం గా 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా వి ధించింది. జరిమానా చెల్లించని పక్షంలో న్యాయస్థానం ఉత్తర్వు ల మేరకు అదనపు శిక్ష కూడా అమలుకానుంది. ఈ కేసులో అ ప్పటి వాడపల్లి ఎస్ఐ కె. నరసిం హారావు, మిర్యాలగూడ రూరల్ సర్కిల్ అప్పటి సీఐ ఏ. రమేష్ బాబు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వ హించి, నిందితుడికి శిక్ష ప డేలా కీలక పాత్ర పోషించారు. అ దనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల న్యాయస్థానంలో ప్రాసి క్యూషన్ తరఫున వాదనలు వినిపించారు.

### మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం: ఎస్పీ

మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్య లు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశా రు. నేరస్తులు ఎంతటివారైనా చ ట్టం నుంచి తప్పించుకోలేరని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ నిరంతరం కృషి చే స్తుందని తెలిపారు. నేరాల ని యంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, వేధింపులు లే దా ఇతర నేర ఘటనలు ఎదురై తే వెంటనే సమీప పోలీస్ స్టే షన్ ను సంప్రదించాలని సూచించా రు.

### పోలీసులకు అభినందనలు

ఈ కేసులో దర్యాప్తు, ప్రాసిక్యూ షన్, కోర్టు విధుల నిర్వహణలో సమన్వయంతో పనిచేసిన అప్ప టి వాడపల్లి ఎస్ఐ కె. నరసింహా రావు, అప్పటి సీఐ ఏ. రమేష్ బా బు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూట ర్ ఆర్. అఖిలతో పాటు ప్రస్తుత వాడపల్లి ఎస్ఐ డి. సైదులు, మి ర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్. డి. ప్రసాద్, డీఎస్పీ జి. రవి, డి. సి.ఆర్.బి సీఐ శ్రీను నాయక్, కో ర్టు డ్యూటీ ఆఫీసర్ ఎండీ అద్నా న్ అహ్మద్, లైజన్ అధికారులు హెడ్ కానిస్టేబుల్ పి. నరేందర్, కానిస్టేబుల్ ఎన్. మల్లికార్జున్‌ల ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవా ర్ అభినందించారు.మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవనే సందేశాన్ని ఈ తీర్పు ఇ చ్చిందని పోలీస్ శాఖ పేర్కొంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి: ఓరుగంటి



**ప్రజా దీవెన కోదాడ :** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పరిధిలో త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని టిడిపి నాయకులు ఓరుగంటి ప్రభాకర్ తెలిపారు బుధవారం పట్టణంలో టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2026 నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ అని, అర్హులైన పట్టభద్రులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే తమ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిని.కోరాడు ఈ సమావేశంలో ఈ ఓటరు టిడిపి నాయకులు ఓరుగంటి ప్రభాకర్, సాతులూరి గురవయ్య, కట్టా సతీష్, సోంపేట బాలకృష్ణ కోదాడ రేవంత్ రెడ్డి, ఏటుకూరి సురేష్, రాయబారపు ఆశిష్ జువ్వాజి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాములమ్మ మరణం చాల బాధకరం

**ప్రజాదీవెన, కోదాడ:** రాములమ్మ మరణం వారి కుటుంబనికి తీరని లోటని నియోజకవర్గ కాంగ్రేసు పార్టి నాయుకులు పందిరి నాగిరెడ్డి అన్నారు మునగాల వాస్తవ్యులు, మిత్రులు ఉప్పల యుగంధర్ రెడ్డి మాతృమూర్తి రాములమ్మ దశ దిన కార్యక్రమం బుధవారం మునగాల నిర్వహించారు ఇ సందర్భంగా రాములమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని,బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్,యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు,కాంగ్రెస్ నాయకులు బుచ్చి పాపయ్య,చింతలపాటి శ్రీనివాస రావు,పాకనాటి రాఘవ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు స్వామి,అధ్యాపకులు జి ఎల్ యన్ రెడ్డి, ముకుందా పురం సి పి యం గ్రామ శాఖ కార్యదర్శి సరికొండ నాగరాజు,వేనేపల్లి పాండురంగారావు,సంజీవరెడ్డి, తెలంగాణ జె ఎ సి నాయకులు అంబటి నాగయ్య,సీనియర్ జర్నలిస్టులు ప్రసాద్, నారపరాజు హరికిషన్ పాల్గొన్నారు.

# మహబూ బ్‌నగర్, నల్లగొండ మధ్య నీటి పంచాయితీకి తెరదించాలి

**శాసనమండలి చైర్మన్ గుత్తా ఘాటు వ్యాఖ్యలు,**

**జల వివాదాలతో సీఎం రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తెచ్చేప్రయత్నమా**

**నీటి కేటాయింపులపై సీఎం వెం టనే జోక్యం చేసుకోవాలి**



**ప్రజా దీవెన, నల్లగొండ:** తెలంగా ణలో సాగునీటి ప్రాజెక్టుల చు ట్టూ రాజకీయ వేడి రాజుకుం టోంది. మహబూబ్‌నగర్, న ల్గొం డ జిల్లాల మధ్య జల వివాదం ఎందుకు సృష్టిస్తున్నారని తెలం గాణ శాసన మండలి చైర్మన్ గు త్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒ త్తిడి తెచ్చేందుకే ఈ వివాదాలను తెరపైకి తీసుకొస్తున్నారా? అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానిం చారు. జిల్లాల మధ్య చిచ్చుపెట్టి తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించడం సరికాదని హితవు పలికారు.నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడి యా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో గుత్తా సుఖేందర్ రె డ్డి పలు కీలక అంశాలను ప్రస్తా వించారు. ఎదుళ్ల రిజర్వాయర్ నీటి కేటాయింపులపై అనవసర వివాదాలకు తావివ్వకుండా, రెం డు జిల్లాల రైతుల ప్రయోజనాల ను దృష్టిలో ఉంచుకుని సమస్య ను సామరస్యంగా పరిష్కరించా లని సూచించారు.

### సీఎం చొరవతోనే సమస్యకు పరిష్కారం

మహబూబ్‌నగర్, నల్గొండ జి ల్లా లకు చెందిన మంత్రులు, ఎమ్మె ల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి నీటి పంపకాలపై స్పష్టత ఇవ్వా లని గుత్తా కోరారు. ఎదుళ్ల రిజ ర్వాయర్ నుంచి రోజుకు 1.5 టీ ఎంసీల నీటిని పాలమూరు రం గారెడ్డి ప్రాజెక్టుకు, 0.5 టీఎంసీల నీటిని డిండి ఎత్తిపోతల పథకాని కి కేటాయించే అంశానికి మంత్రివ ర్గం ఆమోదం తెలిపిన విషయా న్ని ఆయన ప్రస్తావించారు. ఈ నే పథ్యంలో మళ్లీ వివాదాలు సృ ష్టించడం వల్ల రెండు ప్రాంతాల ప్ర జల్లో అనవసర అపోహలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. మహబూబ్‌నగర్ ప్రజలను రెచ్చ గొట్టేలా వ్యవహరించడం తగద ని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తె లంగాణలో జిల్లాల మధ్య నీటి కోసం ఘర్షణ వాతావరణం నెల కొనడం బాధాకరమని పేర్కొ న్నారు.

### ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి

పాలమూరు--రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల పనులను త్వరితగతిన పూర్తి చేసి రెండు జిల్లాల రైతులకు సాగునీరు అం దించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గుత్తా సూచించా రు. నార్లాపూర్ నుంచి నీటిని త రలించే ప్రతిపాదనలో అదనపు వ్యయం, ఎక్కువ సమయం పట్టే అంశాలను పరిగణనలోకి తీసు కోవాలని అన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, నీటి తరలింపు విషయంలో సాం కేతిక అంశాలు, ఆర్థిక భారం కీల కమని స్పష్టం చేశారు. ఇంజనీర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవ హరిస్తూ వాస్తవ పరిస్థితుల ఆ ధారంగా నిర్ణయాలు తీసుకో వా లని సూచించారు.

### ఫ్లోరైడ్ బాధిత నల్గొండకు సాగు నీరు అవసరం

గతంలో ఫ్లోరైడ్ సమస్యతో తీ వ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్న నల్గొండ జిల్లాకు సాగునీటి వస తులు కల్పించడం అత్యంత ము ఖ్యమని గుత్తా పేర్కొన్నారు. వ్య వసాయానికి అవసరమైన నీటిని అందించడం ద్వారా రైతులకు భ రోసా కల్పించాలన్నారు. ఒక జి ల్లాకు ప్రయోజనం కల్పించే క్ర మంలో మరో జిల్లాకు అన్యా యం జరగకుండా సమతుల్య వి ధానాన్ని అనుసరించాలని అభి ప్రాయపడ్డారు.

### ఎల్‌నినో ప్రభావంపై అప్రమ త్తం గా ఉండాలి

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరి స్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు అ ప్రమత్తంగా ఉండాలని గుత్తా సూ చించారు. జలాశయాల్లో నీటి ని ల్వలు తగ్గుతున్న నేపథ్యంలో జ లవిద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నా రు. నీటిని, విద్యుత్‌ను పొదుపు గా వినియోగించుకోవాలని ప్రజ లకు సూచించారు. రబీ సీజన్‌లో అధిక నీరు అవస రమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై రైతు లు దృష్టి సారించాలని తెలిపా రు. అందుబాటులో ఉన్న నీటి వ నరులను సమర్థంగా వినియోగిం చుకుంటూ భవిష్యత్తులో ఎదుర య్యే ఇబ్బందులను తగ్గించుకో వాలని సూచించారు.

### తెలంగాణ ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యం

మహబూబ్‌నగర్--నల్గొండ జిల్లా ల మధ్య నెలకొన్న జల వివాదా న్ని పరస్పర చర్చలు, సమన్వ యంతో పరిష్కరించుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపుని చ్చారు. ప్రాంతాల మధ్య సోదర భావాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలకు, చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. రెండు జిల్లాల రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం గా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని స్పష్టం చేశా రు. జిల్లాల మధ్య పోటీ కాదు.. రైతు ల ప్రయోజనాలే ముఖ్యం. రాజకీ యాలకు అతీతంగా జల సమ స్యను పరిష్కరించి తెలంగాణ స మగ్ర అభివృద్ధికి కృషి చేయాల్సి న అవసరం ఉందని గుత్తా సు ఖేందర్ రెడ్డి వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

# త్వరితగతిన నూతన కలెక్టర్ కార్యాలయ నిర్మాణ పనులు పూర్తి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చం ద్రశేఖర్



**ప్రజా దీవెన, నల్లగొండ:** నల్లగొండ ప్రస్తుత కలెక్టర్ కార్యాలయ ఆవ రణలో చేపట్టిన నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ ప నులన్నీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీ సుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదే శించారు. బుధవారం ఆయన ప్ర స్తుత కలెక్టరేట్ ప్రాంగణంలో ని ర్మాణంలో ఉన్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పను లను పరిశీలించారు. సమావేశ మందిరం, ప్రజావాణి సమావేశ మందిరం,వి సి హాల్, మంత్రి, కలెక్టర్, అదనపు కలెక్ట ర్లు, జిల్లా రెవెన్యూ అధికారి ఛాం బర్లను,ఉద్యోగులు,సిబ్బంది వి భాగాలను కలెక్టర్ పరిశీలించి, అవసరమైన ఫర్నిచర్, విద్యుత్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చే యాలని ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. ప్రజావాణి హాలులో ప్రజలకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, సౌండ్ సిస్టం, కంప్యూటర్లు, ప్రొజెక్టర్, ఇంటర్నెట్, ఏసీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించా రు. ప్రతి గదికి బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌తో పాటు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, టైల్స్ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. సమావేశ మందిరంలో విద్యుత్, సౌండ్ సిస్టం, సీటింగ్, ఫర్నిచర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాల ని సూచించారు. లిఫ్ట్‌లకు అవస రమైన కనెక్షన్లు ఏర్పాటు చేయ డంతో పాటు, రెండో అంతస్తు లో ని కార్యాలయాలకు సీసీ కెమెరా ల సౌకర్యం కల్పించాలని, వీడి యో కాన్ఫరెన్స్ హాలులో టీవీ, మైక్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.భవనంలో ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా చూడా ల ని, గ్లాస్ ఫిట్టింగ్ పనులను నా ణ్యతతో పూర్తి చేయాలని, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరిగా చేప ట్టాలని ఆదేశించారు. భవనం చుట్టూ ల్యాండ్‌స్కేపింగ్, పా ర్కింగ్, తెలంగాణ తల్లి విగ్రహం, ఫ్లాగ్ ఏర్పాటు, వంటి పనుల న్నింటినీ నిర్ణీత గడువులోగా పూ ర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. నూతన కలెక్టరేట్ కు వ చ్చే ప్రజలు, అధికారులు, సిబ్బం దికి అన్ని విధాలా సౌకర్య వం తంగా ఉండేలా నిర్మాణ ప నుల ను నాణ్యతా ప్రమాణాలతో పూ ర్తి చేయాలని కలెక్టర్ ఆదేశిం చా రు. జిల్లా రెవెన్యూ అధికారి దశ రథ , ఆర్ అండ్ బి ఎస్ ఈ. మో హన్, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ అభిషేక్, ఎలక్ట్రి కల్ డి ఈ శృ తి, సివిల్ డిఈ ఫ ణిజ, ఎ ఈ పుణ్య,ఏవో మోతి లాల్ తది తరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# పారిశుద్ధ్యం పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలి : నాగయ్య

**ప్రజా దీవెన,కోదాడ :** జిల్లా కలెక్టర్ తేజస్ నందాల పవర్ ఆదేశాల మేరకు, అంటువ్యాధులు, డెంగ్యూ మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు గ్రామంలో ఆపరేషన్ శుభ్రత -- డ్రై డే కార్యక్రమం పై అవగాహన కల్పించాలని గుడిబండ గ్రామ సర్పంచ్ మందులు నాగయ్య పిలుపునిచ్చారు మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పరిశుభ్రత పారిశుద్ధ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, దోమల వృద్ధిని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో హెల్త్ డిపార్ట్‌మెంట్ వారి సహకారంతో ముందుకు సాగుదామని తెలిపారు , గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో

గ్రామ పంచాయతీ సిబ్బంది, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఆరోగ్య భద్రతపై పోస్టుకార్డు ఉద్యమం

## ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ:** జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, సంక్షేమ సమస్యలను పరిష్క రించా లని డిమాండ్ చేస్తూ టీయూడ బ్ల్యూజే (హెచ్-143) ఆధ్వర్యం లో పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, టీయూడబ్ల్యూజే ఢిల్లీ యూనిట్ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో గల గురజాడ హాలులో నిర్వహించిన టీయూడబ్ల్యూజే ఢిల్లీ యూనిట్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టులందరూ పోస్టుకార్డుల ద్వారా తమ సమస్యలను, డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించడం బాధాకరమని ఆయన అన్నారు. సొంత రాష్ట్రాన్ని విడిచి ఢిల్లీ కేంద్రంగా ఎండ, వాన, కాలుష్యాన్ని లెక్కచేయకుండా రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత ఎంతో అవసరమని పేర్కొన్నారు. జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించేలా ప్రభుత్వం తక్షణమే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. గౌరవ వేతనాలు సహా జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి జర్నలిస్టులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, సంక్షేమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే పోస్టుకార్డు ఉద్యమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అవ్వారి భాస్కర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) ఢిల్లీ అధ్యక్షులు నాగిల్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మేక గోపికృష్ణ, కోశాధికారి కొన్నోజు రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, సలహాదారులు ముక్కామల సతీష్, కార్యదర్శి నాగరాజు, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.



# సుదర్శన క్రియతో ఆనందం, ఆరోగ్యం

**దిఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ నల్ల గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు**






**ప్రజా దీవెన, చిట్యాల:** ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలంటే సుదర్శన క్రియ మేలు చేస్తుంది. చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠ శాల ఆవరణలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి సహ కారంతో వారం రోజులపాటు జరి గే సుదర్శన క్రియ యోగ మెడిటే షన్ కార్యక్రమాలు బుధవారం చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ ఆధ్వ ర్యంలో ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రాంగణంలో ఘనంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ గురూజీకి గురు వందనం తెలుపుతూ ది ఆర్ట్ ఆ ఫ్ లివింగ్ టీచర్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు చిన్నకాపర్తి గ్రామస్తులకు యువకులకు భవాని మాల దారులకు ప్రత్యేకమైన వామప్, యోగ సాధన, ప్రాణాయామం, మెడిటేషన్, సూర్య నమస్కారాలు చాలా చక్కగా అద్భుతంగా ఆసనాలు వేయించి వాటి ప్రాము ఖ్యత తెలియజేశారు. గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ప్రపంచ ప్రఖ్యాత మానవతావాది, ఆధ్యాత్మికవేత్త, శాంతి దూత. వ్యక్తిగతంగా, సామాజికంగా మార్పు అనేది శారీరక, మానసిక ఆరోగ్యం ద్వారా జరగాలనే గురుదేవుల సంకల్పం ప్రపంచవ్యాప్తంగా 182 దేశాలలో ఒక విప్లవంగా మారి 100 కోట్లకు పైగా ప్రజల జీవితాలలో చక్కని మార్పును తీసుకువచ్చింది. ప్రతినిత్యం ప్రతి ఒక్కరూ సుదర్శక్రియ చేయడం ద్వారా ఎనలేని శక్తిని పెంపొందించుకొని పాజిటివ్ వాతావరణంలో ఆనందంగా సంతోషంగా జీవిస్తారని తెలియజేశారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తూ సహకరిస్తున్న గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డికి చిన్న కాపర్తి గ్రామ స్తులు యువకులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలి యజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి యువత ఒత్తిడి, ఆందోళనలకు దూరంగా ఉంటూ, సుదర్శన క్రియ మరియు యోగా వంటి సాధనల ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలని పిలుపునిచ్చారు. సమాజ సేవా కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొని,దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు,యువకులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమా న్ని జయప్రదం చేశారు. ఈ యోగ కార్యక్రమంలో వలిగొండ సత్యనారాయణ, పల్లపు ప్రశాంత్, ఆవుల రమేష్ యాదవ్, పొలిమేర దశరథ, శిలివేరు పరమేష్, గురిజ శంకరయ్య, ఈరమళ్ళ శ్రీను, ఈరమళ్ళ వెంకన్న, భవాని మాలదారులు యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కీలక అప్పీల్,**

**నవంబర్ 6లోగా పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి**

**గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై బీఆర్ఎస్ నేత విస్తృత ప్రచారం**



**ప్రజా దీవెన, నల్లగొండ:** ఖమ్మం --నల్లగొండ--వరంగల్ పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులంతా నవంబర్ 6వ తే దీలోగా ఓటర్లుగా నమోదు చే సుకోవాలని నల్లగొండ మాజీ ఎ మ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పి లుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల ద్వా రా ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని ఆయన పేర్కొ న్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏను గుల రాకేష్ రెడ్డికి మద్దతుగా ప ట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు ఆయన పలు వురి ఇళ్లకు వెళ్లి వివరాలు సేక రించారు.

**ఉద్యోగులు, యువత ఓటర్లుగా నమోదు కావాలి**

రాష్ట్రంలో ఏటా రెండు లక్షల ఉ ద్యోగాలు, నిరుద్యోగ భృతి అంది స్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్ర భుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని భూపాల్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇ చ్చిన హామీలను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. పీఆ ర్సీ, డీఏ, సీపీఎస్ రద్దు, 376, 4 6 జీవోలకు సంబంధించిన అంశా లను ప్రస్తావిస్తూ, హామీల అమ లుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగులు, ఆ శా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బం ది, ఏఈఓలు, పంచాయతీ కార్య దర్శులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో పట్టభద్రులుగా ఉ న్నవారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చే శారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే లా మద్దతుదారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పట్టభద్రుల నమోదుపై రైతులకు విజ్ఞప్తి**

రైతు కుటుంబాల్లో డిగ్రీ పూర్తి చే సిన యువతీ యువకులను గు ర్తించి, వారిని పట్టభద్రుల ఓటర్లు గా నమోదు చేయించాలని భూ పాల్ రెడ్డి కోరారు. సాగునీరు, వి ద్యుత్ సరఫరా సహ రైతులు ఎ దుర్కొంటున్న సమస్యలను కు టుంబ సభ్యులకు వివరించాలని సూచించారు. రైతుల సమస్య ల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేం దుకు ఎమ్మెల్సీ ఎన్నికలను ఒక అవకాశంగా వినియోగించు కోవా లని పేర్కొన్నారు.రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు, వ్యాపారులు, బిల్డర్లు, రియల్ ఎస్టేట్ రంగానికి చెం దినవారు, కార్మికులు సహా వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వాన్ని నిలదీ యాలని ఆయన అన్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాల ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్ట ణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, రెండో డివిజన్ కార్పొరేటర్ పెరికే యాదయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీని వాస్, పట్టణ పార్టీ కార్యదర్శి కా సం శేఖర్, కాసం సంతోష్ కుమా ర్, వీరెల్లి సతీష్ కుమార్, నాగరాజు, వెంకట్ రెడ్డి తదితరులు పా ల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగుల పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి




**ప్రజా దీవెన,సూర్యాపేట టౌన్:** లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా లో 1996వ సంవత్సరంలో రిక్రూట్మెంట్ ద్వారా నియామక మైన ఎల్ఐసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమ లు చేయాలని ఇన్సూరెన్స్ కార్పొ రేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సూర్యాపేట బ్రాంచ్ అధ్యక్ష కార్య దర్శులు ఎల్, మోహన్ సింగ్, సె క్రెటరీ ప్రభాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యా లయం వద్ద బుధవారం ఓపెన్ మార్కెట్ ఉద్యోగుల పాత పెన్షన్ సాధన కోసం సికింద్రాబాద్ డివిజన్ ఐసిఇయు పిలుపుమేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1996 సంవత్సరంలో రిక్రూట్మెంట్ ద్వారా నియామకమైన వారికి 2012, 13 వ సంవత్సరంలో ఉద్యోగంలో చేరామని రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో పాత పెన్షన్ ఉందని మెన్షన్ చేశారని పెన్షన్ ఉద్యోగుల హక్కు అని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 57 జీవోను కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 1996 సంవత్సరంలో నియామకమై ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందిన వారికి పాత పెన్షన్ విధానం లేక కేవలం 1400 రూపాయల వేతనం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ డివిజన్ కమిటీ ఐసీఇయు ఆధ్వర్యంలో ఉద్యోగుల డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట బ్రాంచ్ లియాపీ సెక్రటరీ రామ్మూర్తి, డివిజన్ లీడర్ తొగరు మల్లికార్జున్, ఏవో ఐ నాయకులు సారెడ్డి వెంకటరెడ్డి, ఎల్ఐసి అధికారులు, డెవలప్మెంట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్‌లో భక్తులకు అన్నదాన కార్యక్రమం

**ప్రజా దీవెన, గట్టుప్పల్:** శ్రీదుర్గా దేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గట్టుప్పల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలంగౌడ్ ఆకాంక్షించారు. బు ధ వారం మండల పరిధిలోని తెరటి పల్లి గ్రామంలో దుర్గాదేవి వద్ద ఆ యన ప్రత్యేక పూజలు చేసి భక్తు లకు ఆయన అన్నదాన కార్య క్ర మం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడు తూ దుర్గాదేవి ఆశీస్సులతో గ్రా మంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రజ లందరూ వైభవంగా జరుపుకోవాలని కోరారు. గట్టుప్పల మండలం వ్యాప్తంగా ఉన్న ప్రజలందరు కూడా సుఖ సంతోషాల కోసం నా వంతుగా గణేష్ నవరాత్రి. శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

# రిజర్వేషన్‌లలో దేశవ్యాప్తంగా బీసీలకు తీరని ద్రోహం

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజ యనాయుడు**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా నేటికీ రాజకీయ రిజర్వేషన్లలో బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నారని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు బుధవారం హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకులతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... కనీసం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కావాలని పెద్ద ఎత్తున తెలంగాణలో ఉద్యమిస్తే దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్ కొరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే అక్కడ అధికారంలో ఉన్న బిజెపి ఆ బిల్లు ఆమోదం పొందకుండా పెండింగ్లో పెట్టిందని సుమారు 20 నెలలకు పైగా ఆ బిల్లు అలాగే ఉన్నదని ఇక్కడ బిజెపి వారు మాత్రం బీసీ రిజర్వేషన్లకు బిజెపి కట్టుబడి ఉన్నదని, బొంకుతున్నారని పైగా ప్రధాని బీసీ అభ్యర్థి అని అబద్ధాలు వల్లే వేస్తున్నారని బీసీ ఉద్యోగులకు క్రిమిలేయర్ పెట్టి ఉద్యోగ అవకాశాలను ప్రభుత్వం దెబ్బతీస్తున్నదని ఆయన విమర్శించారు

బీసీలకు న్యాయం జరగాలంటే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దిగిపోవాలని అందుకు ఈవీఎం పద్ధతి ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నిక నిర్వహిస్తే బిజెపి అడ్రస్సు గల్లంతవుతుందని ఆ దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని, ఇప్పటికే వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చి ప్రజాగ్రహానికి గురై వెనక్కు తీసుకున్నారని ఇటీవల నీటు పరీక్ష విధానంలో జరిగిన అవకతవకల వల్ల కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాడని ఇప్పుడు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కొరకు దేశవ్యాప్తంగా ఉద్యమాలు నడుస్తున్నాయని ఇక మిగిలింది మోడీ షా ద్వయం మాత్రమే బీసీలు చూసుకుంటారని ఆయన అన్నారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అంబటి బాపు రాజు ప్రధాన కార్యదర్శి గాలి కృ ష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రమీల జే లక్ష్మి మనోచారి ఉన్నారు.

# మానవత్వానికి ప్రతీకగా మిత్రుల ఆపన్నహస్తం

**మల్లెబోయిన వెంకన్న కుటుం బానికి గణేష్ నగర్ ఉత్సవ కమి టీ అండ**

**కుమార్తె భవిష్యత్తు కోసం రూ. 50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ఆప్తమిత్రుడిని కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, మానవత్వానికి నిజమైన అర్థాన్ని చాటుకున్నారు శ్రీ శ్రీ శ్రీ గణేష్ నగర్ ఉత్సవ కమి టీ సభ్యులు. అనారోగ్య కారణా లతో మృతి చెందిన మల్లెబోయి న వెంకన్న కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆయన మిత్రులు ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు.వెంకన్న లేని లోటును ఎవరూ తీర్చలేకపోయి నా, ఆయన కుటుంబానికి కష్టకా లంలో తోడుగా ఉండాలనే సంక ల్పంతో కమిటీ సభ్యులు కీలక నిర్ణయం తీసుకున్నారు. వెంకన్న కుమార్తె భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఆమె పేరు మీద రూ.50,000 ఫి క్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) చేయాల ని ఏకగ్రీవంగా నిర్ణయించారు. కుటుంబానికి తక్షణ అవసరాల కోసం కమిటీకి చెందిన కొంతమం ది సభ్యులు కలిసి రూ.11,000 ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, వెంకన్న చిరకాల మిత్రుడు పామనగుండ్ల నాగా ర్జున వ్యక్తిగతంగా రూ.10,000 అందించి తన స్నేహబంధాన్ని చాటుకున్నారు.

**ఆపదలో అండగా నిలవడమే నిజమైన స్నేహం**

మిత్రుడి మరణంతో విషాదంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్ప డంతో పాటు, వారి భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకు కమిటీ సభ్యులు చేసిన ఈ ప్రయత్నం పలువురి ప్రశంసలు అందుకుం టోంది. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని, స్నేహం అనేది సంతోష సమయాల్లోనే కాకుండా కష్టకాలంలోనూ తోడుగా ఉండ టంలోనే ఉందని ఈ సహాయ కార్యక్రమం చాటిచెబుతోంది. వెంకన్న ఆత్మకు శాంతి చేకూరాల ని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధై ర్యాన్ని భగవంతుడు ప్రసాదించా లని గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రార్థించారు.

# 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలి

## పెంచిన గ్యాస్ ధరలను ఉప సంహరించుకోవాలి

## ఐద్వా జిల్లా కార్యదర్శి పాల డుగు ప్రభావతి



**ప్రజా దీవెన, నల్లగొండ:** రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని, పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించు కోవా లని, నిత్యావసర వస్తువుల ధర లను నియంత్రించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సం ఘం (ఐద్వా) నల్లగొండ జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) దశరథకు ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. బియ్యం, పప్పులు, వంటనూనెలు, కూరగాయల ధరలు పెరగడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. మరోవైపు వంటగ్యాస్ ధరల పెరుగుదల మహిళలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఆహార భద్రత కల్పించాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్టపరచాలని ఆమె కోరారు. రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, వంటనూనె, చక్కెర తదితర 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలు, బాలికలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల ద్వారా అమలవుతున్న పౌష్టికాహార పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అర్హులైన పేద కుటుంబాలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, రేషన్ డీలర్లు లేని ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జనాభాకు అనుగుణంగా కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేసి, ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిత్యావసర వస్తువులను అధిక ధరలకు విక్రయించడం, అక్రమ నిల్వలు, ఆహార పదార్థాల కల్తీ వంటి అక్రమాలను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు, తూకాల్లో మోసాలు జరగకుండా పర్యవేక్షణ పెంచాలని, ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజల ఆహార భద్రతను కాపాడటంతో పాటు మహిళలు, బాలికల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పాలడుగు ప్రభావతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కొండ అనురాధ, పాతూరి గోవర్ధన, చనబోయిన నాగమణి, కౌసల్య,వెంకటమ్మ, సుల్తానా, సాయిదమ్మ ,ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో నేడు, రేపు పీఆర్టీ యూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

## రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మంది ప్రతినిధుల హాజరు

## 16న రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక




**ప్రజా దీవెన, నల్లగొండ:** ఉపాధ్యాయ సంఘం పీఆర్టీ యూ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు నల్లగొండ వేదిక కానుంది. సంఘం 55 ఏళ్ల చరి త్రలో తొలిసారిగా నల్లగొండలో రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశా లు నిర్వహిస్తున్నట్లు పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి సుంకరి భిక్షంగౌడ్ తెలిపారు. ఈ నెల 15, 16 తేదీల్లో నల్లగొం డలోని జీఎల్ గార్డెన్స్‌లో ఈ సమావేశాలు జరగనున్నాయి. బుధవారం నల్లగొండలోని పీ ఆర్టీయూ భవనంలో జిల్లా అ ధ్యక్షుడు కాళం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జాన్‌రె డ్డితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మొదటి రోజు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమవుతాయని, రెండో రోజు రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### 10 వేల మంది ప్రతినిధుల రాక

రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, 630 మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సహా రాష్ట్రవ్యా ప్తంగా సుమారు 10 వేల మంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరుకానున్నారని భిక్షంగౌడ్ పేర్కొన్నారు. భారీ స్థాయిలో జరగనున్న ఈ సమావేశాలు సంఘం భవిష్యత్ కార్యాచ రణకు కీలకంగా మారను న్నాయి.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీపై చర్చ

రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ తరఫున అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడిం చారు. ఈ అంశంపై ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి కౌన్సిల్ సమావేశంలో ప్రకటన చేసే అవకాశం ఉందన్నా రు.

### పీఆర్సీ, సీపీఎస్ రద్దుపై స్పష్ట మైన వైఖరి

ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించి, కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేస్తే ముఖ్యమంత్రి నిలబెట్టిన అభ్యర్థులకు మద్దతు ఇస్తామని పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు, సంఘ భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు డీవీఎస్ ఫణికుమార్, నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** వెనుకబడిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో ఉ పాధ్యాయులతో పాటు, హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు చదవడం, రాయడం, సంఖ్యా పరమైన అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు జిల్లాలో తక్కువ పురోగతి ఉ న్న 100 పాఠశాలలను గుర్తించి నెల రోజుల్లో ఆ పాఠశాలల్లో కనీసం 70 శాతం లక్ష్యాలు సాధించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతోపాటు ,హోంవర్క్ ఇచ్చినప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలని, అప్పటికీ విద్యార్థిలో పురోగతి రాకుంటే మరో పద్ధతిలో పాఠాలు బోధించాలన్నారు. 2 నుండి 5,5 నుండి 9 తరగతి చదివే విద్యార్థులకు దసరా పండుగ తర్వాత నవంబర్ 1లోగా ఈ 70 శాతం లక్ష్యాలు సాధించేలా దృష్టి సారించాలన్నారు. ఉన్నత తరగతుల విద్యార్థులకు పాఠశాల ముగిసిన అనంతరం గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరును పెంపొందింపజేయాలని, పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి నెలకొల్పాలని, దసరా, సంక్రాంతి తదితర పండగ సెలవుల తర్వాత వెంటనే పిల్లలు పాఠశాలకు వచ్చేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి వారిని ఆకర్షించాలని, ఇందుకుగాను ఉపాధ్యాయులు వినూత్నంగా ఆలోచించాలని అన్నారు . ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల కాలంలో పాఠశాలలు, హాస్టల్లలో డ్రగ్స్ బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పాన్ షాపులు, కిరాణా షాపులు, వైన్ షాప్ లు లేకుండా చూడాలని, ఎక్కడైనా ఉంటే వెంటనే స్థానిక తహసిల్దార్, పోలీసు అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. ఇలాంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, దసరా సెలవుల తర్వాత జిల్లా నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు . అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ కనెక్షన్, లైట్లు, ఫ్యాన్లు నూటికి నూరు శాతం ఉ ండాలని, ఎక్కడైనా వీటి కొరత ఉన్నట్లయితే జాబితా ఇవ్వాలని, ఈ విషయంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, టి ఇ ఐ డబ్ల్యూ సి శాఖల అధికారుల పాత్ర ఎంతో ఉ ందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజా ప్రతినిధులుకూడా ముందుకు వస్తున్నందున వారి సహకారం తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టాలని ఎంఈఓలను ఆదేశించారు. టాయిలెట్లు లేని పాఠశాలల వివరాలను వెంటనే డి ఈ ఓ కు సమర్పించాలన్నారు. ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా నవంబర్ ,డిసెంబర్ లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, గతంలో తాగునీటికి సమస్యలు వచ్చిన పాఠశాలల విషయాన్ని స్థానిక ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని, అలాంటి పాఠశాలలను గుర్తించి ముందే తెలియజేస్తే ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేస్తామని, పాఠశాల పారిశుధ్య సిబ్బందికి వేతన బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, రాబోయే నాలుగో నెలలు వారితో మిషన్ భగీరథ నీటి సరఫరా, మరియు పారిశుధ్య కార్యక్రమాలకు వినియోగించుకోవాలన్నారు. తాగునీటి విషయమై మే -2027 చివరి వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి హాస్టల్లు, పాఠశాలల హెడ్మాస్టర్ లతో సమీక్ష నిర్వహించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఎక్కడైనా ప్రహరీ లేకుంటే వివిజి రాంజీ కింద ప్రహల ను నిర్మించుకోవాలని, ఇందుకు ప్రహరీలు లేని పాఠశాలల జాబితా ఇవ్వాలని, ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న అన్ని పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ తో పాటు ,ఖాన్ అకాడమీ తరగతులు కచ్చితంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ లేని విధంగా జిల్లాలో పాఠశాల విద్యార్థులకు ఆధార్ కార్డులు ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని 8,9,10 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించి వారి ద్వారా దరఖాస్తులు చేయించాలని, తాసిల్దార్ ద్వారా తక్షణమే ఆధార్ లు కార్డులు ఇచ్చేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల సివిల్ పనులు, డ్రాప్ బాక్స్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు, ఎంఈఓ లు, ఆర్ సి ఓ లు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఫామ్-18 ద్వారా గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు పెంచాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్




**ప్రజా దీవెన, నల్లగొండ:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు సంబంధించి ఫామ్- -18 ద్వారా ఓటరు నమోదును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ నుంచి గ్రాడ్యుయేట్ ఎన్నికల పరిధిలోని జిల్లాల డీఆర్వోలు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు వచ్చిన , దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఉపాధ్యాయులు, డిగ్రీ కళాశాలల విద్యార్థులు, అర్హులైన గ్రాడ్యుయేట్లలో అవగాహన కల్పించి ఓటరు నమోదును పెంచాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఫారాలను డౌన్‌లోడ్ చేసి పోలింగ్ స్టేషన్ వారీగా క్రమబద్ధీకరించాలని ,ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించనున్నందున, అవసరమైన జంబో బ్యాలెట్ బాక్సులను ముందుగానే గుర్తించి ఏర్పాట్లు చేసుకోవాలని పోలింగ్ స్టేషన్ల నోడల్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించి, ఓటరు నమోదు ప్రక్రియపై సమన్వయంతో పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి హాజరయ్యారు.

### నేడు , రేపు ప్రతి పోలింగ్ కేంద్రం లో ప్రత్యేక క్యాంపులు

నల్లగొండ:ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అక్టోబర్ 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో ఎస్ఐఆర్ ప్రక్రియ, తాగునీటి సరఫరా, భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, అర్హులైన ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారు ఓటరుగా నమోదయ్యారా లేదా పరిశీలించి, కొత్తగా ఓటరు నమోదు చేసుకునేందుకు ఫామ్--6 లో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమాలలో తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొనాలని, అవసరమైన పత్రాలు, నోటీసులు, రిజిస్టర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బీఎల్ఏలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేస్తూ రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్యాంపుల వివరాలు తెలియజేయాలని సూచించారు. క్యాంపుల నిర్వహణకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రెండు నెలలు కీలకంగా ఉండే అవకాశం ఉన్నందున తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూగర్భ జలాలు, చెరువుల్లో నీటి నిల్వలను నిరంతరం పరిశీలించాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనుమతులు లేకుండా బోర్లు వేయడం, భూగర్భ జలాలను అక్రమంగా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాల్టా నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, అక్రమంగా ఏర్పాటు చేసిన మోటార్లపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భూభారతి దరఖాస్తులను పెండింగ్‌లో ఉ ంచకుండా పరిష్కరించాలని, రీ సర్వే ప్రక్రియను కూడా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఆర్ఓలు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. మండల స్థాయి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉ ంచకుండా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,జిల్లా రెవిన్యూ అధికారి దశరథ ,మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి ,అధికారులు పాల్గొన్నారు.

# ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల ధర్నా

## బీజేపీ, ఐఎన్టీయూసీ, సీఐటీ యూ సంఘాల మద్దతు





**ప్రజా దీవెన, నల్లగొండ:** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) కాంట్రా క్ట్ ఉద్యోగులను తక్షణమే క్రమ బద్ధీకరించి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పలువురు నాయకులు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట ఎన్హెచ్ఎం ఉద్యో గులు చేపట్టిన ధర్నాకు బీజేపీ జి ల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షి త్ రెడ్డి, ఐఎన్టీయూసీ నాయ కు డు బైరబోయిన బిక్షం, సీఐటీ యూ నాయకుడు సలీం వేర్వేరు గా సంపూర్ణ మద్దతు ప్రక టిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మంది ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులు ఏళ్ల తరబడి క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఉ ద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయమని విమర్శించారు.

### నెలల తరబడి వేతనాల ఆల స్యం

ఏజెన్సీల ద్వారా వేతనాలు చెల్లించే విధానం కారణంగా కొన్ని సందర్భాల్లో నాలుగైదు నెలల పాటు జీతాలు అందక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. సకాలంలో వేతనాలు అందక కుటుంబ పోషణ, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నల్లగొండలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుకలు**

**మహిళల ఆటపాటలతో కళకళలాడిన నాగార్జున డిగ్రీ కళా శాల మైదానం**





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** తెలంగాణ ఆడపడుచుల ఆత్మీ యతకు, పూల పండుగ వైభ వానికి ప్రతీకగా నిలిచే బతుక మ్మ సంబరాలు నల్లగొండ పట్ట ణంలో అంగరంగ వైభవంగా జరి గాయి. నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల ఆటపాట లు, బతుకమ్మ పాటలతో సం దడిగా మారాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, పండు గ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. నల్లగొండ నగరపాలక సంస్థతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలు, మత్స్యశాఖ, జిల్లా పౌ రసరఫరాల శాఖ, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మేయర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలకు బతుకమ్మ



పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం బతుక మ్మ పండుగను అధికారికంగా ని ర్వహిస్తూ తెలంగాణ సాంస్కృ తిక వైభవాన్ని చాటుతోందని తెలిపారు. నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయని, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుక మ్మ పాటలు పాడుతూ ఉ త్సాహంగా ఆడిపాడటం కనులపండువగా నిలిచిందని అన్నారు. తెలంగాణ పల్లె సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ప్రజల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తుందని ఈ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వంశీకృష్ణ, మ త్స్యశాఖ సూపరింటెండెంట్ ప్రసాద్, రవి నాయక్, ప్రియాంక, డైరెక్టర్ లక్ష్మి, జిల్లా పౌరసర ఫరాల శాఖ అధికారి వెంకటే శ్వర్లు, జిల్లా పౌరసర ఫరాల శాఖ జిల్లా మేనేజర్ రామ్ పతి నా యక్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

**ఐసీఈయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ఎల్ఐసిలో 1996 నోటిఫికేషన్ ద్వారా నియామకాలు పొందిన ఓపెన్ మార్కెట్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని (఑ూ) వెంటనే అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఐసీఈయూ (×జజుఖ) సికింద్రాబాద్ డివిజన్ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం, 14 అక్టోబర్ 2026 న మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లగొండ బ్రాంచ్-1,2ల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. 1996 నోటిఫికేషన్‌లోని నిబంధనల ప్రకారం నియమితులైన వారందరికీ పాత పెన్షన్ వర్తిస్తుందని, జీఓ ఎంఎస్ 57 ద్వారా కొన్ని విభాగాల్లో దీన్ని అమలు చేస్తున్నప్పటికీ, 1996 బ్యాచ్ ఉ ద్యోగులకు కూడా ఈ హక్కును వర్తింపజేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. పెన్షన్ అనేది ఉద్యోగుల భవిష్యత్తు భద్రతకు, పదవీ విరమణ అనంతర గౌరవప్రదమైన జీవితానికి ఎంతో కీలకమైన అంశమని స్పష్టం చేశారు. 1996 బ్యాచ్ ఓపెన్ మార్కెట్ ఉద్యోగుల న్యాయమైన ఆకాంక్షలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన న్యాయం చేయించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ నేపథ్యంలో పాత పెన్షన్ సాధన కోసం చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి క్లాస్-వన్, క్లాస్-టూ ఆఫీసర్ల సంఘం అలాగే ఏజెంట్ల యూనియన్లు తమ పూర్తి సంఘీభావం ప్రకటించాయి. ఈ




కార్యక్రమంలో ఐసీఈయూ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న, ఐతగోని లక్ష్మీనారాయణ, పల్లపు లింగయ్య, లెల్లెల శ్రీనివాస్, ఎరుకల యాదగిరి, ఎస్. యాదగిరి, ఎస్. సందీప్, దేవగిరి అంజయ్య, ఎం. రామకృష్ణ, పి. గోపికృష్ణ, కె. వెంకటేశం, వింజమూరి శ్రీనివాస్, పి. శ్రీకాంత్, ఎల్. రామకృష్ణ, బి. సుధాకర్, ఎన్. రామకృష్ణ తదితరులు పాల్గొనగా క్లాస్-1, క్లాస్-2 అధికారులు వంశీకృష్ణ రెడ్డి, కాంచన, లియాంక, వెంకటేశ్వర్లు, ఎల్ఐసి ఏఓఐ రాష్ట్ర నాయకులు బి. రామలింగం, నలపరాజు సైదులు, లియాఫీ నాయకులు ఈదులకంటి యాదయ్య, ఏజెంట్లు చొక్కారపు విజయకుమార్, మాచర్ల సైదులు, నాగార్జున మహేశ్వరి, సోమవరపు పద్మావతి రాములు, అంకురి పృథ్వీరాజ్, కొయ్యాడ రాజు, మనోహర్, శివ, నరేష్, మమత తమ సంఘీభావం తెలిపారు. అదేవిధంగా నల్లగొండ బ్రాంచ్-2 లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీఈయూ అధ్యక్షులు ఏ. కరు ణాకర్, కార్యదర్శి సి. హెచ్. రమే ష్, వి. శ్రీనివాస్, పెద్ది రమేష్, ఏ. యాదగిరి, చంద్రమో హన్, ఆఫీ సర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన గా.. బ్రాంచ్ మేనేజర్ ఆర్. లక్ష్మి, గోపాలకృష్ణ, శ్రీవల్లి మేడం తది తరులు కూడా పాలుపం చుకున్నారు.

# NH-65పై టీజీ సేఫ్ మెరుపు దాడులు

**7 హోటళ్ల లైసెన్సులు సస్పెండ్ లైసెన్స్ లేని మరో హోటల్ సీజ్**

**20 హోటళ్లు, ధాబాల్లో తనిఖీ లు, ఆహార నమూనాల సేకరణ**

**ఆహార భద్రతా లోపాలతో అధి కారుల ఆగ్రహం**



**ప్రజా దీవెన, నల్లగొండ:** జాతీయ రహదారి--65పై హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాల్లో ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేసేందుకు టీజీ సేఫ్ అధికారులు కొరడా ఝుళిపించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో పలు తీవ్రమైన లోపాలు వెలుగుచూశాయి. నిబంధనలు ఉల్లంఘించిన 7 సంస్థల ఆహార భద్రతా లైసెన్సులను సస్పెండ్ చేయగా, లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న మరో హోటల్‌ను సీజ్ చేశారు. టీజీ సేఫ్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి పర్యవేక్ష ణలో అక్టోబర్ 13న ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మొత్తం 10 బృందాలు రంగంలోకి దిగగా, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మెదక్, సంగారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్ లోని క్యూర్ ప్రాంతానికి చెందిన అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**20 సంస్థల్లో తనిఖీలు.. 20 నమూనాల సేకరణ**

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో ని జాతీయ రహదారి--65పై మొత్తం 20 ఆహార వ్యాపార సంస్థలను అధికారులు తనిఖీ చేశారు. నాణ్యత నిర్ధారణ కోసం పప్పుధాన్యాలు, చికెన్ కర్రీ, టీ పొడి, జీడిపప్పు, పనీర్, వంట నూనె, సాస్‌లు తదితర పదా ర్థాల నుంచి 20 నమూనాలను సేకరించారు. నిబంధనల ఉల్లంఘనలపై 6 మెరుగుదల నోటీసులు, మరో 6 షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 10 సంస్థల్లో తనిఖీలు నిర్వహించా రు. తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా 2 సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేశారు. చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న ఒక హోటల్‌ను మూసివేశారు. ఇతర ఉల్లంఘనలపై నోటీసులు జారీ చేశారు. అదే సమయంలో సూర్యాపేట జిల్లాలో 6 సంస్థల్లో తనిఖీలు చేపట్టగా, నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో 3 సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేశారు. మరో 3 సంస్థల్లో పరిశుభ్రత లోపాలను గుర్తించి చర్యలు చేపట్టారు. ఇక యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సంస్థలను తనిఖీ చేసి, తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా 2 సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేశారు. ఆహార పదార్థాల నిల్వ, FIFO/FEFO విధానాల అమలు లో లోపాలపై మరో 2 సంస్థలకు నోటీసులు జారీ చేశారు.

**తనిఖీల్లో విస్తుపోయే లోపాలు**

హోటళ్లు, ధాబాల్లో ఆహార భద్ర తా ప్రమాణాల అమలు ఎంత కీలకమో ఈ తనిఖీలు మరోసారి స్పష్టం చేశాయి. వంటకాల్లో పురుగులు, బొద్దింకలు, అపరి శుభ్రమైన రిఫ్రిజిరేటర్లు, ఫంగస్ పట్టిన కూరగాయలు, ఎలుకల విసర్జనలతో కలుషితమైన ఆహా ర పదార్థాలను అధికారులు గుర్తించారు. శాకాహార, మాం సాహార పదార్థాలను కలిపి నిల్వ చేయడం, పచ్చి మాంసంతో పా టు ఐస్ ముక్కలను ఉంచడం, జిడ్డు పేరుకుపోయిన ఎగ్జాస్ట్‌లు, డ్రైనేజీల్లో ఆహార వ్యర్థాలను వేయడం వంటి తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి. కొన్ని సంస్థల్లో అనుమతించని సింథటిక్ ఆహార రంగుల వినియోగం, లేబులింగ్ లోపాలు, సిబ్బంది వైద్య ధ్రువపత్రాలు, పురుగుల నియంత్రణ రికార్డులు లేకపోవడాన్ని అధికారులు నమోదు చేశారు.

**నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు**

ప్రజలకు సురక్షితమైన, నాణ్య మైన ఆహారం అందించడమే ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశమని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాల నిర్వాహకులు చెల్లు బాటు అయ్యే ఆహార భద్రతా లైసెన్సులను తప్పనిసరి గా ప్రదర్శించాలని, వంటగదులు, నిల్వ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ తేదీ, వినియోగ గడువు వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, నిల్వ నిబంధనలను పాటించాలని ఆమె పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి ముప్పు కలిగించేలా వ్యవహరించే సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆహార భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని చీఎ-65పై చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీలు హోటళ్లు, ధాబాల నిర్వాహకు లకు స్పష్టమైన హెచ్చరికగా నిలిచాయి.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో కీలక పరిణామం, చీఫ్ ఇంజనీర్ సస్పెన్షన్

**800 మెగావాట్ల యూనిట్ నిలి చిపోవడంపై వేటు**

**నిర్వహణ లోపాలపై ఉన్నతాధికారుల సీరియస్**

**ప్రజా దీవెన, నల్లగొండ:** యాదా ద్రి థర్మల్ పవర్ స్టేషన్ (YTPS) లో కీలక పరిణామం చోటుచేసు కుంది. విద్యుత్ ఉత్పత్తి, ప్లాంట్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించా రనే ఆరోపణల నేపథ్యంలో స్టేజ్- 1 చీఫ్ ఇంజనీర్ సురేష్ నాయ క్‌ను జెన్‌కో సీఎండీ హరీష్, ఇం ధన శాఖ ఉ న్నతాధికారుల ఆ దేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు సమాచా రం. 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్-1 గత 10 నుంచి 15 రోజులుగా విద్యుత్ ఉత్పత్తి చేయకుండా నిలిచిపోవడం ఈ చర్యకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.

**విద్యుత్ ఉత్పత్తి నష్టంపై ఆగ్రహం**

యూనిట్-1 నిలిచిపోవడంతో విద్యుత్ ఉత్పత్తిలో నష్టం వాటిల్లిందని, సిబ్బందిని సమన్వయం చేయడం, పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించడం, పెండింగ్ పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చోటుచేసుకుందని ఆరోపణలు ఉన్నాయి. గత నెలలోనూ డీఈ ఎల్‌డీఓ ఆయిల్ నిల్వలను సక్రమంగా నిర్వహించకపోవడం, యూనిట్ ప్రారంభ సమయంలో ఉన్నతాధికారులకు సమాచారం అందించకపోవడం వంటి అంశాలు తెరపైకి వచ్చాయి.

**వరుస తనిఖీలు.. అయినా మారని పరిస్థితి**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పనితీరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జెన్‌కో సీఎండీ పలుమార్లు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఇంధన శాఖ కార్యదర్శి కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. ఒడిశాలోని మహానది కోల్ బెల్ట్ నుంచి బొగ్గు సరఫరాను పెంచినప్పటికీ, ప్లాంట్‌లో సాంకేతిక సమస్యలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.



**ప్లాంట్‌లో వెలుగుచూస్తున్న సమస్యలివే**

కన్వేయర్ బెల్ట్ సమస్య: బొగ్గు రవాణా చేసే కన్వేయర్ బెల్ట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయక పోవడం, లోడ్ పెరిగినప్పుడు తెగిపోతున్నట్లు ఆరోపణలు. ప్లాంట్ నిర్మాణం, పరికరాల పనితీరుకు సంబంధించిన పీజీ (PG) పరీక్షలు పూర్తిచేసినప్పటి కీ, ఏడాదిలోపే సాంకేతిక సమ స్యలు తలెత్తుతున్నాయనే విమర్శలు. తగినంత సిబ్బంది లేకపోవడంతో కొందరు ఉద్యోగులు వరుసగా రెండు, మూడు షిఫ్టుల్లో పనిచేయాల్సి వస్తున్న పరిస్థితి. బూడిద కలిసిన నీటిని తిరిగి వినియోగించే వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో, ఆ నీరు కృష్ణా నదిలో కలుస్తోందనే ఆందోళనలు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే సాంకేతిక లోపాలను సత్వరమే పరిష్కరించాలని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ముఖ్యంగా పీజీ పరీక్షల నిర్వహణ, పరికరాల నాణ్యత, బొగ్గు రవాణా వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై సమగ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నాయి. విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో వరుస సమస్యలు, ఉన్నతాధికారుల తనిఖీలు, తాజాగా చీఫ్ ఇంజనీర్ సస్పెన్షన్ నేపథ్యంలో ప్లాంట్ నిర్వహణలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

# నాలుగో టీ20లో భారత్‌కు విండీస్ ఝలక్

## షాయ్ హోప్ నాలుగో శతకం

## కీమో పాల్ పాంచ్ పటాకా

## సంజూ, తిలక్, నితీశ్ పోరాటం వృథా



హైదరాబాద్: షాయ్ హోప్ (50 బంతుల్లో 4 ఫోర్లు, 9 సిక్స్‌లతో 102 నాటౌట్) శతకంతో కదం తొక్కగా.. పేసర్ కీమో పాల్ (5/41) నిప్పులు చెరిగాడు. దీంతో భారత్‌తో ఐదు టీ20ల సిరీస్‌ను వెస్టిండీస్ 2-2తో సమం చేసింది. బుధవారం జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 24 పరుగుల తేడాతో విండీస్ చేతిలో చిత్తయింది. తొలుత వెస్టిండీస్ 20 ఓవర్లలో 247/3 స్కోరు చేసింది. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (49 నాటౌట్), షిమ్రన్ హెట్‌మయర్ (33) రాణించారు. ప్రిన్స్, అక్షర్, అర్ష్‌దీప్ తలో వికెట్ పడగొట్టారు. ఛేదనలో భారత్ 19.3 ఓవర్లలో 223 పరుగులకు ఆలౌటైంది. సంజూ శాంసన్ (23 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 56), తిలక్ వర్మ (43), నితీశ్ కుమార్ (41) మినహా మిగతావారు విఫలమయ్యారు. గుడకేష్ మోటీ రెండు వికెట్లు దక్కించుకొన్నాడు. విండీస్ కెప్టెన్ హోప్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. సిరీస్ నిర్ణాయక ఆఖరి మ్యాచ్ శనివారం బెంగళూరులో జరగనుంది.

### పవర్‌ప్లేలో పరుగులు పెట్టినా..

భారీ ఛేదనలో ఓపెనర్ శాంసన్ తుఫాన్‌లా చెలరేగినా.. ఆ తర్వాతి టాపార్డర్ బ్యాటర్లు విఫలమయ్యారు. చివర్లో తిలక్, నితీశ్ పోరాడినా ఫలితం లేకుండా పోయింది. ఆరంభంలో విండీస్ బౌలర్లను ఉతికి ఆరేసిన సంజూ.. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (29)తో కలిసి తొలి వికెట్‌కు 26 బంతుల్లో 60 పరుగులు జోడించాడు. ఫోర్‌తో ఖాతా తెరిచిన శాంసన్, రెండో ఓవర్‌లో 4,6,6 బాదాడు. అనంతరం చేజ్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లతో 25 పరుగులు రాబట్టడంతో.. మూడో ఓవర్‌లోనే టీమిండియా స్కోరు 50 మార్క్ అందుకొంది. అయితే, ఐదో ఓవర్‌లో శాంసన్‌తోపాటు వన్‌డౌన్ బ్యాటర్ ఇషాన్ కిషన్ (6)ను కూడా అవుట్ చేసిపాల్ గట్టిదెబ్బకొట్టాడు. కానీ, శర్మ, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (16) చెరో బౌండ్రీ బాదడంతో ఆరు ఓవర్లకు భారత్ 80/2తో నిలిచింది. మధ్య ఓవర్లలో స్కోరు బోర్డు ఓ మాదిరిగా సాగుతున్న సమయంలో స్ప్రింగర్ బౌలింగ్‌లో శ్రేయాస్ క్యాచవుటయ్యాడు. స్తబ్ధుగా ఉన్న అభిషేక్ క్రమంగా దూకుడు పెంచే ప్రయత్నం చేయగా.. క్రీజులోకి వచ్చిన తిలక్ కూడా వీలుచిక్కినప్పుడల్లా షాట్లు ఆడడంతో సగం ఓవర్లు ముగిసే సరికి టీమిండియా 115/3తో విండీస్‌కు దీటుగా నిలిచింది. కానీ, మోటీ వేసిన 12వ ఓవర్‌లో అభిషేక్, నమన్ ధీర్ (0) వరుస బంతుల్లో అవుట్ కావడంతో భారత్ ఒక్కసారిగా కష్టాల్లో పడింది. ఈ దశలో తిలక్, నితీశ్ ఆరో వికెట్‌కు 70 పరుగులతో ఆశలు రేపారు. ఆఖరి 5 ఓవర్లలో 80 పరుగులు కావాల్సి ఉండగా.. 16వ ఓవర్‌లో నితీశ్ 4,6,6తో 21 పరుగులు రాబట్టాడు. కానీ, షెపర్డ్ బౌలింగ్‌లో తిలక్ అవుట్ కావడంతో టీమిండియా ఓటమి లాంఛనమే అయింది. 19వ ఓవర్‌లో నితీశ్, ప్రిన్స్ (0), అక్షర్ (3)ను పాల్ అవుట్ చేశాడు.

### విరుచుకుపడ్డ విండీస్ బ్యాటర్లు..

కెప్టెన్ హోప్ అద్భుత సెంచరీతోపాటు మిగతా బ్యాటర్లు చెలరేగడంతో విండీస్ సవాల్ విసరగలిగే స్కోరు చేసింది. తుదికంటా క్రీజులో నిలిచిన హోప్.. రూథర్‌ఫోర్డ్‌తో కలిసి నాలుగో వికెట్‌కు అజేయంగా 43 బంతుల్లో 91 పరుగులు జోడించడంతో.. టీమ్ స్కోరు 250 మార్క్‌కు చేరువైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌కు ఓపెనర్లు హోప్, జువెల్ ఆండ్రూ (21) తొలి వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యంతో అదిరే ఆరంభాన్నిచ్చారు. అయితే, ఐదో ఓవర్‌లో జువెల్‌ను అవుట్ చేసిన అక్షర్ జట్టుకు బ్రేక్ అందించాడు. ఇక, వన్‌డౌన్‌లో వచ్చిన హెట్‌మయర్ కూడా ఎడాపెడా షాట్లతో విరుచుకుపడడంతో.. 8వ ఓవర్‌లోనే విండీస్ 109/1తో పటిష్టస్థితిలో నిలిచింది. కానీ, జోరుమీదున్న హెట్‌మయర్‌ను ప్రిన్స్ రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేశాడు. దీంతో రెండో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత పావెల్ (24), హోప్ మూడో వికెట్‌కు 46 రన్స్ జోడించారు. పావెల్‌ను అర్ష్‌దీప్ క్యాచవుట్ చేసినా.. హోప్‌తో కలిసి రూథర్‌ఫోర్డ్ డెత్ ఓవర్లలో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. 17వ ఓవర్‌లో మయాంక్ బౌలింగ్‌లో రూథర్‌ఫోర్డ్ 6,4,6తో ఏకంగా 22 పరుగులు పిండుకోవడంతో టీమ్ స్కోరు 200 మార్క్ దాటింది. ఆఖరి ఓవర్‌లో చివరి రెండు బంతుల్లో రెండు సిక్స్‌లు బాదిన హోప్ సెంచరీని పూర్తి చేసుకొన్నాడు.

# ప్రిన్స్ విలియమ్‌తో కలిసి క్రికెట్ ఆడిన గంగూలీ, రహానే

### బకింగ్‌హామ్ ప్యాలెస్ ముందు ఆసక్తికర దృశ్యం!



భారత క్రికెట్ మాజీ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, అజింక్య రహానే... బ్రిటన్ యువరాజు ప్రిన్స్ విలియమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు. లండన్‌లోని ప్రఖ్యాత బకింగ్‌హామ్ ప్యాలెస్ వెలుపల ఉన్న 'ది మాల్' రోడ్డుపై మంగళవారం ఈ ఆసక్తికరమైన స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక 'ఎర్త్‌షాట్ ప్రైజ్' అవార్డులపై అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ టెన్నిస్ బాల్ క్రికెట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ దిగ్గజం బ్రియన్ లారా, ఇంగ్లండ్ స్టార్లు జో రూట్, హ్యారీ బ్రూక్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోసం రాజప్రాసాదం ముందున్న ప్రధాన రహదారిపై కాసేపు ట్రాఫిక్‌ను కూడా నిలిపివేయడం విశేషం. పర్యావరణ పరిరక్షణ అనే గొప్ప లక్ష్యం కోసం ప్రపంచ ప్రఖ్యాత క్రికెటర్లు, రాజకుటుంబీకులు కలిసి బ్యాట్ పట్టడం అందరినీ ఆకట్టుకుంది. ఇటీవలే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అజింక్య రహానే, ఈ అనుభవం ఎంతో గుర్తుండిపోతుందని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. క్రికెట్ అనేది అందరినీ ఎలా ఏకం చేస్తుందో, అలాగే భూగ్రహం భవిష్యత్తు కోసం మనందరిపై ఉన్న బాధ్యత గురించి ప్రిన్స్‌తో చర్చించినట్లు ఆయన తెలిపారు. ప్రిన్స్ విలియమ్ చాలా స్నేహపూర్వకంగా, నిరాడంబరంగా ఉన్నారని సౌరవ్ గంగూలీ ప్రశంసించారు.

### ఏమిటీ ఎర్త్‌షాట్ ప్రైజ్?

పర్యావరణ రంగంలో ఎదురవుతున్న తీవ్రమైన సవాళ్లకు వినూత్న పరిష్కారాలు కనుగొనే వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహించేందుకు ప్రిన్స్ విలియమ్ 2020లో 'ఎర్త్‌షాట్ ప్రైజ్'ను ప్రారంభించారు. ఈ అవార్డు కింద ఐదు కేటగిరీలలో విజేతలకు ఒక్కొక్కరికీ 1 మిలియన్ పౌండ్ స్టెర్లింగ్ (దాదాపు రూ. 10 కోట్లకు పైగా) చొప్పున బహుమతి అందిస్తారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుల ఆరవ ఎడిషన్ నవంబర్ 17న ముంబైలో జరగనుంది. భారత్‌లో ఈ కార్యక్రమం జరగడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలోనే ముంబై ఈవెంట్‌కు ప్రచారం కల్పించేందుకు లండన్‌లో ఈ క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ల హవా

### శ్రేయస్ అయ్యర్‌కు కెరీర్ బెస్ట్ ర్యాంక్!



భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకును అందుకున్నాడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన అయ్యర్, మూడు స్థానాలు ఎగబాకి నాలుగో ర్యాంకును కైవసం చేసుకున్నాడు. లక్నో వేదికగా జరిగిన సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో తన తొలి టీ20 అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేయడం అతడి ర్యాంకు భారీగా పెరగడానికి కారణమైంది. అయ్యర్ రాకతో టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్-4లో ముగ్గురు భారత ఆటగాళ్లు చోటు దక్కించుకోవడం విశేషం. ఇషాన్ కిషన్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, అభిషేక్ శర్మ రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ కెప్టెన్ సాహిబ్జాదా ఫర్హాన్ మూడో స్థానంలో నిలిచాడు. ఇదే సిరీస్‌లో రాణించిన మరో భారత ఆటగాడు సంజూ శామ్సన్ కూడా నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 27వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే.. భారత్‌తో సిరీస్‌లో రాణించిన వెస్టిండీస్ ఆటగాడు రోస్టన్ చేజ్ 24 స్థానాలు ఎగబాకి 23వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలోనూ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని మూడో స్థానానికి చేరుకున్నాడు. పాకిస్థాన్ బౌలర్ సల్మాన్ మీర్జా 14వ స్థానానికి, సయీం అయూబ్ 54వ స్థానానికి మెరుగుపడ్డారు.

### టెస్టుల్లోనూ కీలక మార్పులు

దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 214 పరుగుల తేడాతో విజయం సాధించడంతో టెస్టు ర్యాంకింగ్స్‌లోనూ పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ మ్యాచ్‌లో 190, 82 పరుగులతో అద్భుత ప్రదర్శన చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన ఆస్ట్రేలియా బ్యాటర్ మాథ్యూ రెన్షా, ఏకంగా టాప్-100 బయట నుంచి 49వ ర్యాంకుకు దూసుకొచ్చాడు. ఆసీస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ కెరీర్ బెస్ట్ గణాంకాలతో (6/49) రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఏడో ర్యాంకుకు చేరుకున్నాడు. మిచెల్ స్టార్క్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్టు ఆల్‌రౌండర్ల జాబితాలో తన నంబర్ వన్ స్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన టెస్టులో రాణించిన రహ్మత్ షా 13వ ర్యాంకుకు, లిటన్ దాస్ 29వ ర్యాంకుకు చేరుకున్నారు.

# ఈ శతాబ్దపు టాప్-10 బౌలర్లు.. వార్న్, అండర్సన్ తర్వాత బూమ్రా



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బూమ్రాకు అరుదైన గౌరవం దక్కింది. 21వ శతాబ్దంలో అత్యుత్తమ బౌలర్లలో మూడో స్థానంలో నిలిచి, తన సత్తాను మరోసారి ప్రపంచానికి చాటాడు. ఇంగ్లండ్ ప్రస్తుత ఆటగాడు జాస్ బట్లర్, మాజీ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ కలిసి రూపొందించిన టాప్-10 బౌలర్ల జాబితాలో బూమ్రా ఈ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తమ 'ఫర్ ది లవ్ ఆఫ్ క్రికెట్' అనే పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో వారు ఈ జాబితాను విడుదల చేశారు. బట్లర్, బ్రాడ్ జాబితాలో ఆస్ట్రేలియా దివంగత లెగ్ స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ అగ్రస్థానంలో నిలవగా, ఇంగ్లండ్ పేస్ గుర్రం జేమ్స్ అండర్సన్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వారి తర్వాత మూడో స్థానంలో బూమ్రాకు చోటివ్వడం విశేషం. ఈ క్రమంలో బూమ్రా.. ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మెక్‌గ్రాత్ (4వ స్థానం), శ్రీలంక స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ (6వ స్థానం), దక్షిణాఫ్రికా పేస్ తుఫాన్ డేల్ స్టెయిన్ (7వ స్థానం) వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు.ల ఈ జాబితాలో ఆస్ట్రేలియా ప్రస్తుత కెప్టెన్ పాట్ కమిన్స్ ఐదో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాకు చెందిన డేల్ స్టెయిన్, కగిసో రబడ, షాన్ పొలాక్ వరుసగా 7, 8, 9 స్థానాల్లో ఉండగా, ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ పదో స్థానంతో జాబితాను పూర్తి చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో కలిపి 243 మ్యాచ్‌లు ఆడిన బూమ్రా, ఇప్పటివరకు 511 వికెట్లు పడగొట్టాడు. తన అసాధారణ బౌలింగ్ యాక్షన్‌తో స్వదేశీ పిచ్‌లపైనే కాకుండా, ముఖ్యంగా విదేశీ గడ్డపై టెస్టుల్లోనూ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. అయితే, రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లే, రవీంద్ర జడేజా, నాథన్ లియాన్ వంటి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లకు ఈ జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం. ఏదేమైనా, సమకాలీన క్రికెటర్ల నుంచి ఈ స్థాయిలో ప్రశంసలు అందుకోవడం బూమ్రా కెరీర్‌కు లభించిన ఓ గొప్ప గుర్తింపుగా క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు.




# తిరిగొచ్చిన నటరాజన్

### ఐపీఎల్ 2027కు ముందే సన్‌రైజర్స్ కీలక నిర్ణయం..

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య కీలక ఆటగాళ్ల ట్రేడ్ జరిగింది. భారత ఎడమచేతి పేసర్ టీ.నటరాజన్ తిరిగి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి రానుండగా.. లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారనున్నాడు. ఈ విషయాన్ని ఐపీఎల్ అధికారికంగా ప్రకటించింది. నటరాజన్ 2020 నుంచి 2024 వరకు సన్‌రైజర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు రూ.5 కోట్ల ధరతో తిరిగి హైదరాబాద్ జట్టులో చేరనున్నాడు. 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే గాయం కారణంగా ఆ సీజన్‌లో తొలి 10 మ్యాచ్‌లకు దూరమైన నటరాజన్.. మే 5న సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున అరంగేట్రం చేశాడు. 2025 సీజన్‌లో రెండు మ్యాచ్‌లే ఆడాడు. 2026 సీజన్‌లో 10 మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీశాడు. నటరాజన్‌కు ఐపీఎల్ 2024 సీజన్ అత్యంత విజయవంతమైంది. ఆ ఏడాది 19 వికెట్లు తీసి సన్‌రైజర్స్ తరఫున అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. ఆ సీజన్‌లో హైదరాబాద్ జట్టు ఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటివరకు ఐపీఎల్‌లో 73 మ్యాచ్‌లు ఆడి 72 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లలో యార్కర్లు వేయడంలో పేరున్న నటరాజన్ రాకతో సన్‌రైజర్స్ పేస్ విభాగానికి మరింత బలం చేకూరనుంది. కెప్టెన్ పాట్ కమిన్స్‌తో పాటు యువ పేసర్లు ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్, శ్రీలంక బౌలర్ ఇషాన్ మలింగ జట్టులో ఉన్నారు. మరోవైపు జీషన్ అన్సారీ రూ.40 లక్షల ధరతో ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరనున్నాడు. 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ తరఫున 10 మ్యాచ్‌లు ఆడిన అతడికి 2026లో ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన అన్సారీ.. తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. ఇప్పటివరకు 10 మ్యాచ్‌ల్లో ఆరు వికెట్లు సాధించాడు. ఢిల్లీ స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌కు తోడుగా అన్సారీ అందుబాటులో ఉండనున్నాడు.




# "వైభవ్ సూర్యవంశీ ఆత్మవిశ్వాసం దెబ్బతీశారు"

### టీమ్ మేనేజ్‌మెంట్‌పై ప్రపంచకప్ విజేత ఫైర్!

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి వరుస అవకాశాలు ఇవ్వకుండా టీమ్ మేనేజ్‌మెంట్ అతడి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిందని 1983 ప్రపంచకప్ విజేత కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శించాడు. ఆటగాళ్లను పదే పదే మార్చడం సరికాదని అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ శర్మకు విశ్రాంతినిచ్చి, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్‌లను ఓపెనర్లుగా ఆడించాలని సూచించాడు. భారత టీ20 జట్టులో ఓపెనింగ్ స్థానాల కోసం అభిషేక్ శర్మ, సంజు శాంసన్, వైభవ్ సూర్యవంశీ మధ్య పోటీ నెలకొంది. అభిషేక్‌కు వరుసగా అవకాశాలు దక్కుతుండగా.. మిగతా ఆటగాళ్ల విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ మార్పులు చేస్తోంది. ఈ ధోరణి ఆటగాళ్ల ఆత్మవిశ్వాసంపై ప్రభావం చూపుతోందని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. జూన్-జులైలో ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వైభవ్ ఎంపికయ్యాడు. తొలుత సంజు శాంసన్‌కు అవకాశాలు దక్కాయి. అయితే, ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లాండ్‌తో తొలి టీ20లోనూ అతడు ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఆ తర్వాత రెండో టీ20లో వైభవ్ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడి 14, 13, 15 పరుగులు సాధించాడు. అనంతరం జింబాబ్వే పర్యటనలో 50, 20, 81 పరుగులతో మెరిశాడు. వైభవ్ ఆత్మవిశ్వాసాన్ని భారత జట్టు పూర్తిగా దెబ్బతీసిందని శ్రీకాంత్ వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ లాంటి జట్టుతో జరిగే మ్యాచ్‌లో అతడికి అవకాశం ఇవ్వాలని సూచించాడు. అభిషేక్ శర్మకు విశ్రాంతినిచ్చి, వైభవ్, సంజు శాంసన్‌లను ఓపెనర్లుగా ఆడించవచ్చని పేర్కొన్నాడు. సంజు శాంసన్ ప్రదర్శనలో నిలకడ కొరవడుతోందని శ్రీకాంత్ అన్నాడు. 2026 టీ20 ప్రపంచకప్ విజయంలో కీలక ఇన్నింగ్స్‌లు ఆడిన అతడు, ఆ తర్వాత మళ్లీ ఫామ్ కోల్పోయాడని పేర్కొన్నాడు. అభిషేక్ శర్మ ఆటలో ఇలాంటి తీవ్ర హెచ్చుతగ్గులు కనిపించవని వ్యాఖ్యానించాడు.



# సుకుమార్‌ను భయపెట్టిన అనుపమ.. ఈసారి క్లిక్కయ్యేనా?

రంగస్థలం సినిమాలో రాంచరణ్ పక్కన 'రామలక్ష్మి' క్యారెక్టర్ కు ముందుగా ఎవరిని అనుకున్నారో టాలీవుడ్ లో చాలామందికి తెలుసు. ఆడిషన్స్ వరకు వెళ్లిన అనుపమ పరమేశ్వరన్ ను కాదని దర్శకుడు సుకుమార్ చివరకు సమంతను ఫిక్స్ చేశారు. ఆ రోజుల్లో ఆడిషన్ లో డైలాగులు చెబుతూ అనుపమ పదే పదే వాళ్ల అమ్మ వైపు చూడటంతో, షూటింగ్ లోనూ ఇలాగే చేస్తే కష్టమని సుకుమారే స్వయంగా ఓ ఈవెంట్ లో ఓపెన్ అయ్యారు. ఆ ఫన్నీ ఇన్సిడెంట్ అప్పట్లో తెగ వైరల్ అయ్యింది. ఆ తర్వాత సమంత రామలక్ష్మిగా బాక్సాఫీస్ ను ఏ రేంజ్ లో షేక్ చేసిందో అందరూ చూశారు. అటు అనుపమ కూడా లవ్ స్టోరీలు, యూత్ ఫుల్ సినిమాలతో తనకంటూ ఒక ఇమేజ్ సెట్ చేసుకుంది. అయితే సుకుమార్ లాంటి టాప్ డైరెక్టర్ చేతుల మీదుగా రావాల్సిన ఒక రస్టిక్ రోల్ మిస్సయిందనే ఫీలింగ్ మాత్రం ఆమె ఫ్యాన్స్ లో ఎక్కడో ఉండిపోయింది. ఆ లోటును భర్తీ చేసే సమయం ఇన్నాళ్లకు వచ్చినట్లు కనిపిస్తోంది. శర్వానంద్ హీరోగా సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' సినిమాలో అనుపమ లుక్ చూశాక పాత రంగస్థలం ముచ్చట మళ్లీ తెరపైకి వచ్చింది. ఇందులో ఆమె 'కందుల సులోచనా రాణి' అనే పక్కా నేటివిటీ ఉన్న పాత్ర చేస్తోంది. కాళ్లకు చెప్పులు లేకుండా, తలపై మోదుగ ఆకుల బుట్ట పెట్టుకుని, విస్తరాకులు కుట్టే పేదింటి పల్లెటూరి అమ్మాయిగా విడుదలైన ఫస్ట్ లుక్ అందరి దృష్టినీ ఆకర్షించింది. గ్లామర్ హంగులేవీ లేకుండా పూర్తి డీగ్లామ్ అవతారంలో కనిపించి అందరినీ సర్ ప్రైజ్ చేసింది.

మొన్నటివరకు 'టిల్లు స్క్వేర్'లో లిల్లీగా ఊహించని గ్లామర్, బోల్డ్ క్యారెక్టర్ తో యూత్ ను మెస్మరైజ్ చేసిన అనుపమ.. ఒక్కసారిగా ఇలాంటి రా అండ్ రస్టిక్ రోల్ లోకి మారిపోవడం పెద్ద ట్రాన్స్ ఫర్మేషన్ అనే చెప్పాలి. మోడ్రన్ అమ్మాయిగా స్క్రీన్ పై ఎంత ఈజీగా నటిస్తుందో, లోకల్ విలేజ్ క్యారెక్టర్ లోనూ అంతే సహజత్వాన్ని చూపించగలననే ధీమాను ఈ లుక్ తో హైలెట్ చేసింది. నెటిజన్లు కూడా వెంటనే దీన్ని నాటి రామలక్ష్మి ఆడిషన్ తో లింక్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఆ రోజు అమ్మ వైపు చూసిందనో లేక పల్లెటూరి పాత్రలను హ్యాండిల్ చేయలేదనో సుకుమార్ లైట్ తీసుకున్న ఆ యాంగిల్ ను.. సంపత్ నంది ఇప్పుడు ఎలా ప్రెజెంట్ చేయ-ఃబోతున్నాడనే ఆసక్తి పెరిగింది. అనుపమలోని ఆ రా టాలెంట్ ను బయటకు తీయడంలో భోగి ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది చూడాలి.



# వెండితెరపైనే కాదు.. సేవలోనూ రష్మిక స్పెషల్!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న కేవలం గ్లామరస్ హీరోయిన్‌గానే కాకుండా తన ఉదారతతో, మంచి మనసుతో అందరి హృదయాలను గెలుచుకుంటున్నారు. ఆపదలో ఉన్న 400 కుటుంబాలకు అండగా నిలిచేందుకు 'ప్రాజెక్ట్ అన్నపూర్ణ' అనే ప్రత్యేక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిజమైన రియల్ లైఫ్ స్టార్ అనిపించుకుంటున్నారు. తన రాబోయే చిత్రం 'రణబాలి'లోని జయమ్మ పాత్ర స్ఫూర్తితో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమ విశేషాలు ఇప్పుడు చూద్దాం..దక్షిణ భారతదేశంలోని హైదరాబాద్, మహబూబ్‌నగర్, అనంతపురం, విజయవాడ, బెంగళూరు, కొచ్చి, చెన్నై, కొడగు వంటి 8 ప్రధాన ప్రాంతాల్లోని 400 పేద కుటుంబాలను రష్మిక దత్తత తీసుకున్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకుల ఖర్చును తానే స్వయంగా భరిస్తానని ప్రకటించారు. ఒక్కో కిట్‌లో 75 కిలోల బియ్యం, గోధుమ పిండి, పప్పులు, వంట నూనె, టీ పొడి వంటి పూర్తి ఆహార పదార్థాలను అందిస్తూ ఆ కుటుంబాల్లో నింపిన వెలుగులు ప్రశంసలు అందుకుంటున్నాయి.

గతంలో తాను చేసిన సేవా కార్యక్రమాలను ఎప్పుడూ ప్రచారం చేసుకోలేదని, కానీ తను చూసి మరికొందరు ప్రేరణ పొంది సాయం చేయడానికి ముందుకు వస్తారనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని పంచుకున్నట్లు రష్మిక తెలిపారు. ఈ సాయాన్ని ఒకే సారికి పరిమితం చేయకుండా రాబోయే ఏడాది కాలం పాటు నిరంతరం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఇక నిత్యావసరాల ఖర్చు తగ్గితే ఆయా కుటుంబాలు తమ పిల్లల చదువులు, భవిష్యత్తు ప్రణాళికలపై దృష్టి పెట్టవచ్చనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# వెకేషన్ మోడ్‌లో మీనాక్షి చౌదరి.. క్యూట్ లుక్స్‌తో ఫిదా!

టాలీవుడ్ యంగ్ గ్లామరస్ బ్యూటీ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. షూటింగ్‌ల రద్దీ నుంచి కాస్త విరామం తీసుకుని ఈ అందాల భామ వియత్నాం వెకేషన్‌కు వెళ్లారు. అక్కడ ప్రకృతి ఒడిలో బైక్ ట్రిప్ వేస్తూ తీసుకున్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అవి నిమిషాల్లో వైరల్ అయ్యాయి. సింపుల్ అండ్ స్టైలిష్ క్యాజువల్ అవుట్‌ఫిట్‌లో మీనాక్షి క్యూట్ లుక్స్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. వియత్నాంలోని ప్రసిద్ధ హా జియాంగ్ లూప్‌లో మూడు రోజుల పాటు సాగిన బైక్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలను మీనాక్షి ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "నేను కోరుకున్న సమయంలో ఈ ట్రిప్ దొరికింది. బైక్‌పై ప్రకృతి ఒడిలోకి వెళ్లడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభూతి. ఈ ప్రయాణంలో మంచి వ్యక్తులను కలవడంతో పాటు, తనను తాను కొత్తగా తెలుసుకున్నానని ఆమె పేర్కొన్నారు. ఉత్తర వియత్నాంలోని పచ్చని పర్వతాలు, లోయల బ్యాక్‌డ్రాప్‌లో రాళ్లపై కూర్చుని చిరునవ్వులు చిందిస్తూ మీనాక్షి ఇచ్చిన పోజులు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ఇతర ప్రయాణికులతో కలసి భోజనం చేస్తూ, సరదాగా గడిపిన క్షణాలను ఆమె షేర్ చేశారు. ఇక ఈ ట్రిప్‌లో ఆమె వేసుకున్న టూ–టోన్ లాంగ్ స్లీవ్ టాప్, ఆలివ్ కార్గో ప్యాంట్, వైల్డ్ బైకింగ్ బూట్స్ అవుట్‌ఫిట్ ఆమెకు పర్ఫెక్ట్ అడ్వెంచరస్ అండ్ క్యూట్ లుక్‌ను అందించాయి.



# ఇప్పుడే వాటి గురించి చెప్పలేను : శ్రీలీల

ఈ ఏడాదిలో పరాశక్తి, ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన శ్రీలీల ప్రస్తుతం చేస్తున్న సినిమాలు ఏంటంటే వెంటనే సమాధానం లేదు. ఆమె ప్రస్తుతం తెలుగులో సినిమాలు చేయడం లేదు. అయితే తమిళ్, హిందీ సినిమాలను చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై అధికారికంగా ఇప్పటి వరకు ప్రకటన రాలేదు. దాంతో శ్రీలీల హడావిడి తగ్గినట్లే అని, ఆమె ఇక మీదట పెద్దగా సినిమాలు చేయకపోవచ్చు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఆ విషయమై శ్రీలీల స్పందించింది. ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె వం-ˇసస సినిమా షూటింగ్స్‌తో బిజీగా ఉన్నట్లుగా చెప్పుకొచ్చింది. తీరికలేనంతగా శ్రీలీల షూటింగ్స్‌లో పాల్గొంటున్నట్లు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో, మీడియా సర్కిల్స్ లోనూ చర్చనీయాంశంగా మారాయి. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో శ్రీలీల పాల్గొంది. ఆ సమయంలో మీడియా వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది. ముఖ్యంగా ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడుతూ తాను ఏం తిన్నా చివరకు పెరుగుతో తప్పకుండా తిని ముగిస్తానుంది అంది. చిన్నప్పటి నుంచి పెరగన్నం అంటే చాలా ఇష్టం. అందుకే తప్పకుండా తన మెనులో పెరుగన్నం ఉండేలా చూసుకుంటాను అంటూ చెప్పుకొచ్చింది. అంతే కాకుండా తనకు సాంబారు, పప్పు, కొబ్బరి అన్నం, కూర్మా చేయడం కూడా వచ్చని శ్రీలీల చెప్పడం అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా హీరోయిన్స్ నేను తింటా కానీ వండలేను అంటారు. కానీ శ్రీలీల చాలా వంటలు ఈజీగా చేస్తాను అంటూ చెప్పడం జరిగింది. దాంతో శ్రీలీలను చేసుకోబోతున్న వాడు చాలా అదృష్టవంతుడు అంటూ కొందరు సరదాగా ఆమె వీడియోను షేర్ చేసి కామెంట్స్ చేస్తున్నారు.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA